
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :356 | ఖమ్మం | శనివారం ఫిబ్రవరి 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


పార్లమెంటు ఆవరణలో కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు

## ఇప్పట్లో కేబినెట్ విస్తరణ లేనట్టే

**నేనెవరి పేరునూ సిఫార్సు చేయలే**


**నేను రాహుల్ అపాయింట్ మెంట్ కోరలే**

**మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం తెలియనోళ్లు ఏదో మాట్లాడుతారు**

- త్వరలోనే కుల గణనకు చట్టబద్ధత
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేం
- అధిష్ఠానం నిర్ణయాన్ని బట్టి ముందుకెళ్తాం
- మోదీ ఓబీసీ కాదు...
- నాడు సీఎం పదవిని అడ్డం పెట్టుకొని లీగల్‌గా కన్వర్ట్ అయ్యారు
- కేటీఆర్‌ను, హరీశ్‌రావును అరెస్ట్ చేయాలన్న తొందరేమీ లేదు

వివరాలు 2లో..

కుడికలు, తీసివేతలు అధిష్ఠానం ఇష్టం
నేను వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ తీసుకోను
పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం
ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్



**గిరిజన సొసైటీ క్వారీలకు పాతర**

## పట్టా భూముల పేరుతో గిరిజనేతరులకు జాతర

- ఇసుక డి ఎల్ ఎస్ సి నిర్వహించకపోవటంలో ముకుగు జిల్లా కలెక్టర్ అంతర్యం ఏమిటి...
- డిఎల్ఎస్సి వెంటనే నిర్వహించాలి
- ఇసుక సొసైటీల అధ్యక్షుడు ఈసం.రాజు డిమాండ్

సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్: ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏటూరునాగారం, మంగపేట,కన్నాయిగూడెం, వాజేడు,నూగురు వెంకటాపురం,మండలంలోని వివిధ గ్రామాల ఇసుక సొసైటీ సభ్యులు సమావేశం ఏర్పటు చేసుకొని మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తూ గిరిజనేతర పట్టభూమూల క్వారీలకు ఎటువంటి అభ్యంతరం లేకుండా పర్మిషన్ ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని దీన్ని రాజ్యాంగాన్ని కుని చేయటమేనని అన్నారు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కావాలనే గిరిజన ఇసుక లిడిఎల్ఎస్సి సొసైటీ నిర్వహించకుండ ఉంటున్నారని ఇది గిరిజన అభివృద్ధికి అడ్డుకుంటున్నారని వాపోయారు ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ మేల్కొని వెంటనే డిఎల్ఎస్సి నిర్వహించాలని 15 సంవత్సరాల ఇసుక పాలసినే ఇంకా అమలు చేయడం దారుణమని అన్నారు

**ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు గతంలో ఇచ్చిన ఆకోర్స్ 450రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు**

గతంలో పారేస్టు పర్మిషన్ అనేది లేదు పారేస్టు పర్మిషన్ అవసరం లేదు పట్టా భూములకు ఇసుక మెటలు పర్మిషన్ గిరిజన ప్రాంతాల్లో ఇవ్వద్దు ఎస్ సి , బిసి , ఓసి కులలవారికి షెడ్యూల్ ఏరియాలో భూములకు గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని జిఓ లు చట్టాలు ఆర్టికల్ లేవు తహసీల్దార్ లు లంచాలు తీసుకొని గిరిజనేతరలుకు భూముల పట్టాలు అక్రమంగా ఇవ్వటం నేరం అని తెల్సిన పట్టాలు ఇవ్వడం జరుగుతుంది పట్టభూములకు ఇసుక తవ్వకాలకు పర్మిషన్ ఇస్తే మరల వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని జిఓ నెంబర్ .3 చెప్తున్నప్పటికి కూడా గిరిజనేతర అగ్రికల్చర్ అధికారులు వాజేడు,వెంకటాపురం,మంగపేట,ఏటూరునాగారం మండలాల్లో యథేచ్ఛగా పర్మిషన్ ఇవ్వటం చాలా దారునమని దీనిమీద ఉన్నత స్థాయి జిల్లా కలెక్టర్ కూడా నిమ్మకు నీరెత్తనట్లే ఉండటం గిరిజన కలెక్టర్ అయి ఉండి గిరిజన చట్టాలకు తూట్లు పోడవటం చాలా బాధాకరమని అన్నారు ఇసుక క్వారీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మంగపేట మండలంలోని నర్సాపూర్ (బోర్ నర్సాపూర్)వాడగూడెం పట్టా భూముల ఇసుక మెటల పేరుతో గిరిజనేతరులు ప్రభుత్వ పర్మిషన్ లేకుండా ఇష్టం వచ్చినట్లు గిరిజన ఏజెన్సీ సంపద తరలిపోతున్నదని రామనక్క పేట సొసైటీ కి ఈ సి పర్మిషన్ లేకున్నా గోదావరి నుండి ఇసుక తోలకలు జరుపుతున్నారని వీటిని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి నిలుపుదల చేయాలని ములుగు జిల్లా ఇసుక సొసైటీల అధ్యక్షుడు ఈసం.రాజు డిమాండ్ చేశారు ఈసమావేశంలో దబ్బకట్ల.సుమన్,టింగా, బుచ్చయ్య, వట్టం,సుభద్ర, గవిడి,నాగబాబు,నర్సింగరావు భరత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇదీ... జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్




- ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పిన విజయసాయిరెడ్డి
- కొన్నిరోజుల కిందట షర్మిలతో భేటీ
- విజయసాయిరెడ్డితో సమావేశంపై షర్మిల స్పందన
- అబద్ధాలు చెప్పాలని విజయసాయిపై జగన్ ఒత్తిడి తెచ్చారని వెల్లడి
- అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ చెబితే విజయసాయి రాసుకున్నారని వివరణ

వివరాలు 2లో..

## ఢిల్లీ పీఠం దక్కేదెవరికి?

- ఆప్, భాజపా మధ్య హెూరాహెూరీ
- నేడే అసెంబ్లీ ఫలితాలు

దిల్లీ: దేశ రాజధానిలో నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలన్న పట్టుదలతో ఆప్.. ఆ పార్టీని గద్దె దించి 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి దిల్లీ పాలనా పగ్గాలు దక్కించుకోవాలన్న కసితో భాజపా! ఈ రెండింటిలో దేనిది పైచేయి కానుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తిస్తున్న దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారమే వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసింది. 19 కౌంటింగ్ కేంద్రాల వద్ద మొత్తంగా 10 వేల మంది పోలీసులను మూడంచెల్లో మోహరించింది.

వివరాలు 2లో..



## టైర్ 2,3 నగరాలకూ ఐటీ విస్తరిస్తం



- గ్రామీణ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు
- ఐటీ పరిశ్రమలకు 2016 నుంచి 4,500 కోట్ల సబ్సిడీ పెండింగ్
- ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తున్నం
- పరిశ్రమలకు కేటాయించిన భూముల అన్యాక్రాంతం
- లెక్కలు తీస్తున్నం.. కమిటీ నివేదిక వచ్చాక చర్యలు
- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వివరాలు 2లో..

## 9 గంటల పాటు రామ్ గోపాల్ వర్మను ప్రశ్నించిన ప్రకాశం జిల్లా పోలీసులు



- సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారం
- ఒంగోలు రూరల్ పీఎస్ లో వర్మను విచారించిన పోలీసులు
- మరోసారి విచారణకు రావాలని సూచన
- తాజాగా, వర్మకు నోటీసులు అందించిన సీఐడీ పోలీసులు

వివరాలు 2లో..

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త... మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

- మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం
- దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ
- మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు

వివరాలు 2లో..




## ఓవరాక్షన్ చేయొద్దు

**హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

- అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్‌లో పర్యటించిన రంగనాథ్
- బాధితుల సమస్యలు వింటుండగా జోక్యం చేసుకున్న హైకోర్టు న్యాయవాది ముఖీం
- మీరు ఓవరాక్షన్ చేయవద్దని హైడ్రా కమిషనర్ హెచ్చరిక

వివరాలు 2లో..





## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు ఉగ్రవాదులు హతం

- కశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు విజయం
- చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు
- పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం

వివరాలు 2లో..

# కేబినెట్ విస్తరణ లేనట్లే...!

దేశంలో మరే రాష్ట్రంలో చేయని విధంగా కుల గణనను తాము పకడ్బందీగా, శాస్త్రీయంగా నిర్వహించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. చరిత్రలో ఇంత పకడ్బందీగా ఎవరూ చేసి ఉండరని, త్వరలో దీనికి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. కేసీఆర్ హయాంలో 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఓబీసీల సంఖ్య ముస్లింలతో సహా 51% ఉంటే ఇప్పుడు 56.33కి పెరిగిందని తెలిపారు. అప్పటి కంటే దాదాపు 5.5% పెరిగినా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో అర్థం లేదన్నారు. 'ఇదివరకు 21% ఉన్న ఓసీల సంఖ్య ఇప్పుడు 15.79%కి పడిపోయింది. అలాంటప్పుడు ఓసీల సంఖ్య పెరిగినట్లా, తగ్గినట్లా' అని ప్రశ్నించారు. 'క్రైస్తవం అనుసరించేవారు అన్ని వర్గాల్లో ఉన్నారు. అందువల్ల దాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. జైనులు, సిక్కుల్లాంటి ఇతర మతాలవారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదు' అని తెలిపారు. పార్టీ, ప్రభుత్వ వ్యవహారాల గురించి అధిష్ఠానం పెద్దలతో చర్చించేందుకు దిల్లీకొచ్చిన ఆయన శుక్రవారం ఇక్కడ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసే సమయంలో పార్లమెంట్ భవనంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వివిధ అంశాలపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.కేసీ వేణుగోపాల్‌తో చర్చల అనంతరం ఆయనతో కలిసి పార్లమెంటు భవనం నుంచి బయటికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ ఎంపీలు

**సీఎం పీఠాన్ని బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే అర్హత భాజపాకు లేదు**

"ముఖ్యమంత్రి స్థానాన్ని ఓబీసీలకు అప్పగించాలని డిమాండ్ చేసే హక్కు, అర్హత భాజపా నాయకులకు లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీకి బీసీలు అధ్యక్షులుగా ఉంటే వారిని తీసేసి అగ్రవర్ణాల వారిని నియమించారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష స్థానాన్ని, దత్తాత్రేయ లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డే. పార్టీ శాసనసభా పక్షనాయకుడిగా మహేశ్వర్‌రెడ్డిని నియమించింది కూడా ఆయనే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓబీసీ కాదు. నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని లీగల్‌గా కన్వర్ట్ అయిన ఓబీసీ. 2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీల్లో కలుపుకొన్నారు.

ఇప్పటివరకు ముస్లింల సంఖ్య కచ్చితంగా లేకపోవడంవల్ల వారికి కల్పించిన 4% రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టులో ఇరుక్కుపోయింది. ఇప్పుడు వారి డేటా కచ్చితంగా వచ్చినందున ఈలెక్కలను కోర్టుకు సమర్పిస్తే వారి 4% రిజర్వేషన్లకు అడ్డంకులు తొలగిపోతాయి.

కేసీఆర్ కుటుంబ సమగ్ర సర్వే లెక్కల్లో ఎస్సీ ఉపకులాలు 82 ఉన్నట్లు రాశారు. వాస్తవంగా ఉన్నది 59. ఒకే కులం స్పెల్లింగ్ వేరుగా ఉంటే వాటిని ప్రత్యేక కులంగా చూపారు. మేం అలాంటి తప్పులు చేయలేదు. అందుకే 50 రోజులు పట్టింది. ఈ కులగణన నివేదికను త్వరలో చట్టరూపంలోకి తీసుకొచ్చి అమలుచేస్తాం. దానివల్ల ఆ డేటాకు చట్టబద్ధత వస్తుంది.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి జ్యుడిషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా ఆమోదించాం తప్పితే ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోలేదు.

ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రస్తుతం మా పరిగణనలో లేదు. డిమాండ్ వస్తే అప్పుడు పరిశీలిస్తాం.

మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు ఉంటుందన్నది ఇప్పుడే చెప్పలేం. అధిష్ఠానం నిర్ణయాన్ని బట్టి ముందుకెళ్తాం.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచడం సాధ్యంకాదు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహాయించిన తర్వాత 50%లోపు మిగిలిన రిజర్వేషన్లను వారికి ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పింది. 50%కి మించి రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి. అది కేంద్ర ప్రభుత్వ చేతుల్లో తప్పితే మా చేతుల్లోలేదు. అందుకే మేం పార్టీ తరఫున ఓబీసీ రిజర్వేషన్లు అమలుచేస్తామని చెప్పాం.

బీసీ కులగణన మీద మండల, జిల్లా స్థాయుల్లో బహిరంగసభలు నిర్వహించి ఆ తర్వాత రాష్ట్రస్థాయి బహిరంగ సభ, వర్గీకరణపై ఒకేసారి రాష్ట్ర స్థాయిలో బహిరంగసభ నిర్వహించాలన్నది ప్రస్తుతానికి ఉన్న ఆలోచన.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో అసంతృప్తి ఉందన్నది మీడియా సృష్టి తప్పితే అందులో ఎలాంటి నిజాలు లేవు. కర్ణాటకలోని నారాయణపుర్ నుంచి నీటి విడుదలకోసం జూపల్లి కృష్ణారావు బెంగళూరుకెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశారు. ఆయనకు నేనే లేఖ ఇచ్చి పంపా.

కులగణనలాంటి పెద్ద నిర్ణయాన్ని అధిష్ఠానానికి చెప్పకుండా ఎలా తీసుకోగలుగుతాం! తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన గురించి రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా మాట్లాడుతున్నారంటే దాని అర్థం వారికి అది ఆమోదయోగ్యమేనని.

కేటీఆర్‌ను, హరీశ్‌రావును అరెస్ట్ చేయాలన్న తొందరేమీ మాకు లేదు. వ్యవస్థలన్నీ చట్టప్రకారం చర్యలు తీసుకుంటాయి. అందులో మేం జోక్యం చేసుకోం.

వీసీల నియామకానికి యూజీసీ తీసుకొచ్చిన ముసాయిదాను మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇప్పటికే లేఖ రాశాం. కర్ణాటక, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులతో కలిసి మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు.

తాజా లెక్కల్లో ముస్లింలలో 10.08% ఓబీసీలు ఉన్నట్లు చెప్పినా వారికి బీసీ-ఈ గ్రూప్ కింద ఇచ్చిన 4% రిజర్వేషన్ మాత్రమే వస్తుంది తప్పితే ఏబీసీడీ గ్రూపులకు చెందిన రిజర్వేషన్లు రావు. అందువల్ల మిగతా ఓబీసీలు భయపడాల్సిన అవసరమే లేదు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి ఇక చట్టం చేయడమే మిగిలింది. మాదిగలకు ఇదివరకు 7% ఉన్న రిజర్వేషన్లను మేం 9%కి పెంచాం. మాదిగలు, మాదిగ ఉపకులాలకు కలిపి మొత్తం 10% రిజర్వేషన్లు దక్కుతాయి. అంతకుమించి పెంచడం సాధ్యంకాదు. మందకృష్ణ 11 శాతం కావాలని ఎందుకు కోరుకుంటున్నారో తెలియదు.

నాకు రాహుల్‌గాంధీతో దూరం పెరిగినట్లు జరుగుతున్న ప్రచారానికి నేను వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరంలేదు. మా మధ్య ఎంత బలమైన సంబంధాలు ఉన్నాయన్నది నాకే తెలుసు. నేను ప్రతి నిర్ణయంపైనా అధిష్ఠానం అనుమతి తీసుకున్న తర్వాతే ముందుకెళ్తున్నా.

# 5 ఏళ్లలో తొలిసారి రేట్ల కోత

'ఆహార ధరలు తగ్గొచ్చన్న సానుకూల అంచనాలకు తోడు గత పరపతి విధాన నిర్ణయాలతో ద్రవ్యోల్బణం 4 శాతం లక్ష్యం దిశగా చేరే అవకాశాలు ఉన్నాయి. దీంతో వృద్ధికి తోడ్పాటు ఇవ్వడానికి రేట్ల కోత విధించాలని నిర్ణయించాం. ప్రస్తుత పరిస్థితుల్లో తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నాం. ఆర్థిక వ్యవస్థ అంచనాలపై మదింపు ఆధారంగా భవిష్యత్ సమావేశాల్లో ఎంపీసీ సరైన నిర్ణయాలు తీసుకుంటుంది'.

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**

మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు, అయిదేళ్లలోనే తొలిసారిగా కీలక రేట్లను తగ్గిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ప్రకటించింది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా తన తొలి ఎంపీసీ సమావేశంలోనే వడ్డీ రేట్లను తగ్గించడం గమనార్హం. ఫలితంగా గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. కీలక రెపో రేటును 0.25 శాతం తగ్గించి 6.25 శాతం చేసింది. 2020 మే తర్వాత మొదటిసారిగా రేట్ల కోత విధించారు. దాదాపు రెండున్నరేళ్ల తర్వాత రెపో రేటులో సవరణ చేశారు. ఈ నెల 5 నుంచి నిర్వహించిన పరపతి విధాన సమావేశం (ఎంపీసీ)లో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ముగ్గురు ఆర్‌బీఐ, మరో ముగ్గురు ఇతర సభ్యులతో కూడిన ఎంపీసీ, రేట్ల కోతకు ఏకగ్రీవంగా మొగ్గుచూపింది. పరపతి విధానంలో 'తటస్థ' వైఖరిని ఆర్‌బీఐ కొనసాగించింది.

**వృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాలు ఇలా..**

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో వృద్ధి రేటు 6.7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 6.4 శాతంతో పోలిస్తే ఇది ఎక్కువ. రబీ సీజన్‌పై మంచి అంచనాలు ఉండటం, పారిశ్రామికోత్పత్తి పుంజుకోవడం ఆర్థికాభివృద్ధికి మద్దతుగా నిలవొచ్చని భావిస్తున్నట్లు మల్హోత్రా తెలిపారు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా. 2024-25లో ద్రవ్యోల్బణ అంచనా 4.8 శాతాన్ని కొనసాగించింది. ఖరీఫ్ ఉత్పత్తి మెరుగ్గా ఉండటం, కూరగాయల ధరలు తగ్గడం, అనుకూలమైన రబీ పంట అంచనాలను ఇందుకు కారణంగా తెలిపింది.

**బ్యాంకింగేతర బ్రోకర్లకు ఎన్‌డీఎస్-ఓఎం**

ప్రభుత్వ సెక్యూరిటీల్లో సెకండరీ మార్కెట్ లావాదేవీల కోసం తీసుకొచ్చిన ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ఎన్‌డీఎస్-ఓఎంను సెబీతో నమోదైన బ్యాంకింగేతర బ్రోకర్లు వారి ఖాతాదారుల తరఫున పొందొచ్చని ఆర్‌బీఐ తెలిపింది. ప్రస్తుతం ఈ సౌలభ్యం నియంత్రణ సంస్థలు, బ్యాంకుల ఖాతాదారులు, స్టాండలోన్ ప్రైమరీ డీలర్లకు మాత్రమే ఉంది. ఆర్‌బీఐ విధించిన నియమ, నిబంధనలను పాటిస్తే సెబీ నమోదిత బ్రోకర్లు ఈ సేవలు పొందొచ్చు. మార్కెట్ల ట్రేడింగ్, సెటిల్‌మెంట్ టైమింగ్‌ను సమీక్షించేందుకు 9 మంది సభ్యులతో ఆర్‌బీఐ ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. 2025 ఏప్రిల్ కల్లా ఈ బృందం నివేదికను సమర్పించాలి.

**రూపాయిపై అలాంటి లక్ష్యం లేదు**

మన విదేశీ మారకపు రేటు విధానం గత కొన్నేళ్లుగా స్థిరంగా ఉందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. రూపాయిని ప్రత్యేక స్థాయి లేదా శ్రేణిలో ఉంచాలన్న లక్ష్యాలు ఏమీ లేవని స్పష్టం చేశారు. మార్కెట్‌ను ఇబ్బందిపెట్టకుండా రూపాయి స్థిరత్వం, విలువను కొనసాగించడమే తమ బాధ్యతని అన్నారు. మార్కెట్ ఆధారంగానే రూపాయి విలువ నిర్దేశితం అవుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూపాయి 2% తగ్గగా.. 2024 నవంబరులో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత నుంచి 3.2% క్షీణించింది. గత 3 నెలల్లో మన ఫారెక్స్ నిల్వలు 45 బి.డాలర్లు తగ్గాయి.

**ఇంటర్నెట్ డొమైన్ పేరులో బ్యాంక్.ఇన్**

సైబర్ ముప్పులను నివారించేందుకు భారత బ్యాంకులు తమ ఇంటర్నెట్ డొమైన్ పేరులో 'బ్యాంక్.ఇన్' కలిగి ఉండాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వెబ్‌సైట్‌ల్లో 'ఫిన్.ఇన్' అని ఉండాలని పేర్కొంది. ఏప్రిల్ నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. డిజిటల్ చెల్లింపుల్లో మోసాలు పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు ప్రత్యేక రిజిస్ట్రార్‌గా ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (ఐడీఆర్‌బీటీ) వ్యవహరించనుంది. క్రాస్-బోర్డర్ 'కార్డ్ నాట్ ప్రెజెంట్' లావాదేవీల్లో అదనపు ధ్రువీకరణ (ఏఎఫ్ఏ)ను తీసుకురావాలని కూడా ఆర్‌బీఐ నిర్ణయించింది.

# విధుల్లో విఫలమైతే కేంద్రాన్ని రంగంలోకి దించుతాం

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో సర్వే నం.51 నుంచి 53 దాకా ఉన్న భూముల్లో అక్రమ, అనుమతుల్లేని నిర్మాణాలకు సంబంధించి తాజా నివేదికను సమర్పించాలంటూ జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లకు హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించలేదని తేలితే ఈ కోర్టు గౌరవాన్ని, ప్రతిష్ఠను, అధికారాలను నిలబెట్టడానికి హైకోర్టు విచక్షణాధికారాన్ని వినియోగించాల్సి ఉంటుందని.. కోర్టు ఉత్తర్వులను అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ విచారణను మార్చి 7వ తేదీకి వాయిదా వేసింది. గచ్చిబౌలి సర్వే నం.51 నుంచి 53లో ఉన్న 42.24 ఎకరాల్లో అక్రమ నిర్మాణాల తొలగింపునకు నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ ఎం.యాదయ్య 2021లో, 2022లోను పిటిషన్‌లు దాఖలు చేశారు.ఈ భూముల్లో పలువురు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించాలని 2022 జులైలో ఆదేశించినా అమలు చేయకపోవడంతో యాదయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. యథాతథస్థితి ఉత్తర్వులున్నా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కౌంటరు దాఖలు చేస్తూ ఎలాంటి అక్రమ, అనుమతుల్లేని నిర్మాణాలను అనుమతించలేదనడంతో తాజా పరిస్థితిపై నివేదిక దాఖలు చేయాలని గత ఏడాది ఆగస్టు 30న హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్ని వాయిదాలిచ్చినా ప్రతివాదులు నివేదిక దాఖలు చేయకపోవడంతో జనవరి 10న అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు. హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆన్‌లైన్‌లో హాజరై భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలోగానీ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలోగానీ తన పాత్ర లేదని చెప్పారు.న్యాయమూర్తి స్పందిస్తూ ప్రతివాదిగా ఉన్న హెచ్‌ఎండీఏ నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో హాజరుకు ఆదేశించాల్సి వచ్చిందన్నారు. తదుపరి హాజరు నుంచి మినహాయింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ తీరుపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ప్రాథమికంగా ఆధారాలను పరిశీలిస్తే ఈకోర్టు యథాతథస్థితి ఉత్తర్వులు జారీ చేసినా, సుప్రీంకోర్టు ఉత్తర్వులున్నా అనధికారిక నిర్మాణాలను అధికారులు అనుమతించారని, వాటికి నోటీసులు ఇచ్చి చట్టప్రకారం తొలగించలేదన్నారు.

## ఇదీ... జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్

ఇటీవలే వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఇంకా ఏ పార్టీలో చేరలేదు. తాను రాజకీయాలకు దూరం అని ప్రకటించినప్పటికీ, ఇటీవల ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలతో ఆయన భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా, ఈ సమావేశంపై షర్మిల స్పందించారు. విజయసాయిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడామని ఆమె పేర్కొన్నారు. జగన్ వల్ల పడిన ఇబ్బందులను ఆయన చెప్పారని వెల్లడించారు. ఆయన ఏం చెప్పారనే దాని కంటే... నా బిడ్డలకు సంబంధించిన విషయం మాత్రం నేను చెబుతా అని షర్మిల స్పష్టం చేశారు. షేర్లు తనకే చెందాలంటూ నా పైనా, నా తల్లి పైనా కేసు వేశారని జగన్ పై ఆరోపణలు చేశారు. "అందుకే నాడు వైఎస్సార్ ఏమన్నారో ఆ విషయాలనే నేను చెప్పాల్సి వచ్చింది. కానీ విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలు అని చెప్పించారు. కొంచెం టైమ్ ఇవ్వండి సర్... నేను కూడా కొంచెం ఆలోచించుకోవాలి అని విజయసాయిరెడ్డి చెప్పినా జగన్ ఒప్పుకోలేదట. ఆ తర్వాత సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని అమ్మ విజయమ్మ లేఖ రాసి చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారంట. విజయసాయిరెడ్డి అందుకు అంగీకరించకపోతే సుబ్బారెడ్డితో మాట్లాడించారు. వైఎస్సార్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయారు... నా క్యారెక్టర్ గురించి నీచంగా మాట్లాడించారు. క్యారెక్టర్ గురించి ఇటీవల కొత్త ఫిలాసఫీ చెప్పిన జగన్... క్యారెక్టర్ అనే పదానికి అర్థం ఏంటో మరిచిపోయారు. తన క్యారెక్టర్ ఏంటో జగనే ఆలోచన చేయాలి.

వైఎస్సార్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. విజయమ్మ గారికి అన్నీ తెలుసు... నేను అబద్ధాలు చెప్పిన విషయం ఆమె గుర్తిస్తుంది... పరువు పోతుంది... వదిలేయండి అన్నా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ 40 నిమిషాలు డిక్టేట్ చేస్తే విజయసాయిరెడ్డి రాసుకున్నారంట... ఏ అబద్ధాన్ని ఎంత అందంగా చెప్పాలి అని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి డిక్టేషన్ ఇచ్చారట... ఇదీ, జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్!

# ఓవరాక్షన్ చేయొద్దు

ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులను కొందరు భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటామని, అదే సమయంలో కోర్టు పరిధిలో ఉన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

రంగనాథ్ ఈరోజు అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్‌లో గల రాజగోపాల్ నగర్‌లో పర్యటించారు. తమ ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారంటూ రాజగోపాల్ నగర్ ప్లాట్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఐలాపూర్‌లో పర్యటించిన రంగనాథ్ బాధితుల సమస్యలను విన్నారు.

**ఇరువురి మధ్య వాదన**

రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. రంగనాథ్ బాధితుల సమస్యలు వింటున్న సమయంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకున్నారు. న్యాయవాది ముఖీం, 'మీకు తెలుగు వచ్చా' అని హైడ్రా కమిషనర్‌ను అడిగారు. కోర్టు పరిధిలో ఉన్న దానిని చూసేందుకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓవర్ యాక్షన్ చేయవద్దని న్యాయవాదిని రంగనాథ్ హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది.

## టైర్ 2,3 నగరాలకూ ఐటీ విస్తరిస్తం

రాష్ట్రంలోని టైర్ 2,3 నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఐటీ పరిశ్రమలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఐటీ పరిశ్రమలకు ఇవ్వాల్సిన 4,500 కోట్ల సబ్సిడీని 2016 నుంచి పెండింగ్ లో పెట్టిందన్నారు. ఆ బకాయిలను ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నుంచి పలువురు పరిశ్రమల స్థాపన కోసం భూములు పొందారని, ఆ ఇండస్ట్రీ స్థాపించారా..? లేదా..? అన్న అంశంపై లెక్కలు తీస్తున్నామని చెప్పారు. చాలా చోట్ల పరిశ్రమల కోసం కేటాయించిన భూములు అన్యాక్రాంతమైనట్టు తెలుస్తోందని, దీనిపై వేసిన కమిటీ నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ లో పెట్టుబడుల పెట్టేందుకు అనేక బహుళజాతి సంస్థలు ముందుకు రావడం, ఈ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. రెండు అమెరికన్ బేస్డ్ కంపెనీలకు కేవలం 9 దేశాల్లోనే కార్యాలయాలున్నాయని, వారు హైదరాబాద్ లో ఆఫీసు ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ కంపెనీల్లో ఈ సంవత్సరం 500 మందికి, రెండేళ్లలో రెండు వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కంపెనీలు డ్రోన్స్ కు సంబంధించిన సాఫ్ట్ వేర్ రెడీ చేస్తాయని అన్నారు. సెంటిలియన్ కంపెనీ సీఈవో వెంకట్ మాట్లాడుతూ.. కరీంనగర్ లో తాము కంపెనీ ఏర్పాటు చేశామని, ఫ్లైట్ ట్రాకింగ్ త్రీడీ రిక్రియేట్ విధానాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. కరీంనగర్, హైదరాబాద్ లలో ఆఫీసులు ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. రాబోయే మూడేండ్లలో రెండు వేల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు.ం

## వైసీపీ మాజీ ఎంపీ ఈవీవీ ఆస్తులను సీజ్ చేసిన ఈడీ

వైసీపీ విశాఖపట్నం మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఈడీ షాక్ ఇచ్చింది. హయగ్రీవ ఫామ్స్ కు చెందిన రూ. 44.74 కోట్ల ఆస్తులను సీజ్ చేసింది. ఈ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్ట్ నర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా తేల్చింది. హయగ్రీవ ఫామ్స్ లో ప్లాట్లు అమ్మి దాదాపు రూ. 150 కోట్లు సంపాదించారని ఈడీ తెలిపింది. గత ఏడాది అక్టోబర్ లో ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనాథలు, వృద్ధులకు సేవ చేయడానికి కేటాయించిన భూములను వీరు ఆక్రమించుకున్నట్టు ఈడీ తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్ట్ కు చెందిన 12.51 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కున్నారని ఆరోపిస్తూ గత ఏడాది జూన్ 22న అరిలోవ పోలీస్ స్టేషన్ లో చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి దర్యాప్తు జరిపింది. చివరకు ఎంవీవీ ఆస్తులను జప్తు చేసింది.

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు ఉగ్రవాదులు హతం

:జమ్మూకశ్మీర్ లో భారత భద్రతా బలగాలకు భారీ విజయం చేకూరింది. సరిహద్దులో చొరబాట్లకు పాల్పడుతున్న ఏడుగురు పాకిస్థాన్ జాతీయులను భారత సైన్యం మట్టుబెట్టింది. వారిలో ఇద్దరు ముగ్గురు పాక్ సైనికులు ఉండొచ్చని సైన్యం భావిస్తోంది. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త... మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది. రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇదివరకే విడుదల చేసింది. ఇదిలా ఉండగా, కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల నవీకరణలను కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునే వెసులుబాటును కల్పించింది.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనికి నిర్దిష్టమైన గడువు అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డును అందిస్తామని తెలిపింది.

## దిల్లీ పీఠం దక్కేదెవరికి?

- మొదటి పేజి తరువాయి

ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. తాజా ఎగ్జిట్ పోల్స్‌లో భాజపా వైపు మొగ్గు కనిపించిన సంగతి గమనార్హం. దిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన కనీస మెజార్టీ 36. స్థానికంగా ఈ నెల 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 60.54% మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**ఎవరి ధీమా వారిదే**

దిల్లీలో ప్రధానంగా ఆప్, భాజపా మధ్య ముఖాముఖి పోరు నెలకొంది. ఆ రెండు పార్టీలూ విజయంపై వేటికవే ధీమాగా ఉన్నాయి. తాము దాదాపు 50 సీట్లు గెలుస్తామని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ శుక్రవారం పేర్కొన్నారు. దేశ రాజధానిలో కేజ్రీవాల్ పార్టీ ఆధిపత్యానికి తెరపడినట్లేనన్నారు. మరోవైపు- ఎగ్జిట్ పోల్స్ అంచనాలను కొట్టిపారేస్తున్న ఆప్.. తాము అధికారంలో కొనసాగడం ఖాయమని చెబుతోంది. ఆ పార్టీ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం తమ పార్టీ తరఫున తాజా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో భేటీ అయ్యారు. ఆప్ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం లాంఛనమేనని చెప్పారు. మరోవైపు- గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ దిల్లీలో శూన్యహస్తాలతో వెనుదిరిగిన కాంగ్రెస్ పార్టీ.. ఈసారి పరువు నిలబెట్టుకోవాలని ఆరాటపడుతోంది. 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు దిల్లీని కాంగ్రెస్ పాలించింది.

## 9 గంటల పాటు రామ్ గోపాల్ వర్మను ప్రశ్నించిన ప్రకాశం జిల్లా పోలీసులు

చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ లపై సోషల్ మీడియాలో ఫొటోలతో పోస్టులు పెట్టిన కేసులో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్రకాశం జిల్లా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో వర్మను దాదాపు 9 గంటల పాటు విచారించారు. సీఐ శ్రీకాంత్ బాబు... వర్మను పలు అంశాలపై ప్రశ్నించారు. విచారణ ముగిసిన అనంతరం... మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వర్మకు పోలీసులు స్పష్టం చేశారు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో అటు సీఐడీ పోలీసులు కూడా వర్మకు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10వ తేదీన గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## పేదింటి కూతురు పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన యువకిరణం సుంద్రుగు శ్రీకాంత్



**ఫిబ్రవరి 07 (సీ కే న్యూస్) చేగుంట :**పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన సంద్రుగు శ్రీకాంత్ మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఓ నీరుపేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎల్లవ్వ బాలయ్య కుమార్తె ప్రమీల వివాహానికి దుబ్బాక నియోజకవర్గ లికాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్. వారి కుటుంబానికి 5000 వ్ రూపాయలు. సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంద్రుగు రాజు, ఇబ్రహీంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు. బెదరమైన .స్వామి, అక్కల మహేష్.మరిపల్లి గణేష్. ముప్పిడి రమేష్.బోయిని రాజు.నీల బిక్షపతి. ఇందూరి పోచయ్య.చెంది మధు. ఈద సురేష్ బోయిని రాములు నీల రాములు.ఈద రవి. నీల కర్ణాకర్. బెదరమైన ప్రసాద్. నీల నరేష్. ఎండి షాన్. తిప్రమైన మహేష్.మంగలి రాజు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం .



**సికే న్యూస్ దమ్మపేట ప్రతినిధి.**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో శుక్రవారం లీగల్ కన్సల్టెన్సీ ఆఫీసును అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. న్యాయవాదులు లక్కినేని నరేంద్రబాబు కీర్నాటి సంజయ్ ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలకు న్యాయ సలహాలు ఇచ్చేందుకు ఆఫీస్ ఉపయోగపడుతుంది .ఈ కార్యక్రమంలో దమ్మపేట కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ ,పసుమర్తి మధు కొందరు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ పై పవన్ చెంతకు



**పలమనేరు నియోజకవర్గం ఫిబ్రవరి 7 సీకే న్యూస్:** ట్రై సైకిల్ పై దివ్యాంగుడైన, కుప్పం తాలూకా ,శాంతిపురం మండలం కు చెందిన, ఏ. బాలకృష్ణ చలో విజయవాడ అనే నినాదంతో ....బ్యానర్ ఏర్పాటు చేసుకుని, ట్రై సైకిల్ పై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలవడానికి కుప్పం నుండి వెళుతూ.... పలమనేరు కుప్పం రహదారిలో సి కె న్యూస్ ప్రతినిధి అతన్ని పలకరించగా....

తనది కుప్పం తాలూకా, శాంతిపురం మండలం అని, తన పేరు ఏ .బాలకృష్ణ అని, పుట్టుకతో ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ అని, తన భార్య కూడా వికలాంగురాలని, తనకున్న ఒకే ఒక కూతురు కూడా, బ్రెయిన్ లో నీరు చేరడంతో ఆమె కూడా ఇబ్బందులు పడుతోందని, తన కష్టాలను ఏకరువు పెట్టడానికి, ట్రై సైకిల్ పై, కుప్పం నుండి విజయవాడకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలవడానికి వెళుతున్నానని, తన కష్టాన్ని చెప్పుకొచ్చాడు.

ఎంతోమందికి సహాయం చేసిన పవన్ కళ్యాణ్, నన్ను కూడా ఆదుకుంటాడని, మెగా ఫ్యామిలీకి ఆ దయాపూరితమైన హృదయం ఉందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశాడు.

మార్గమధ్యంలో తెలుగుదేశం, జనసేన నాయకులు నన్ను పలకరిస్తూ .....నాకు బిస్కెట్లు తినడానికి ఆహార పదార్థాలు ఇస్తున్నారని, ఈ సందర్భంగా, దివ్యాంగుడైన ఏ బాలకృష్ణ తెలియజేశాడు.

600 కిలోమీటర్లు ట్రై సైకిల్ పై, దివ్యాంగుడైన వ్యక్తి వెళ్లడం చూసి ,ఆ చుట్టుపక్కల ప్రజలు చలించిపోయారు.కచ్చితంగా పవన్ కళ్యాణ్ అతనిని ఆదుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 07,**శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెండెంట్లు రంగ ప్రసాద్, ధారా ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ గురుకుల వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 07,**ఆశ్రమ గురుకుల పాఠశాలలు మరియు వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పరిశీలనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా మరియు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డార్మెటరీ డోర్లు మరియు కిటికీలు, త్రాగునీటి సమస్యలు, ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరించడానికి తగిన ప్రణాళికల అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డార్మెటరీ హాల్లో దోమలు రాకుండా జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడ పై కంచ ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యత లేని పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించ కూడదని ఆదేశించారు. పాఠశాలలు మరియు వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు.నాణ్యమైన విద్య, మెనూ సక్రమంగా అందించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం అందరి బాధ్యత అని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ పర్సనల్ లో కలెక్టర్ వెంట డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పాఠశాల హెడ్మాస్టర్ బద్రు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం.

### జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 07,** మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుంచుపల్లి నందు ఎంపీడీవో సిహెచ్. సుభాషిణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం నందు 10 ఫిబ్రవరి 2025 న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయుటకు చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి విద్యా, వైద్య ఐసిడిఎస్ శాఖల అధికారులు ఉద్యోగులకు సూచించుట జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుభాషిణి, పి హెచ్ సి పెనగడప వైద్యాధికారి నేహా అంబ్రీన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలలో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎంపీపీ ఎస్, యుపిఎస్ , జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు జూనియర్ కళాశాల లో గల 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు అయిన అల్బెండజోల్ మాత్రలు ఈ నెల 10 వ తేదీన తప్పకుండా మింగించాలని సూచించారు. తద్వారా పిల్లల లో రక్తహీనతను నివారించ వచ్చునని, పాఠశాల డ్రాప్ అవుట్ రేట్ తగ్గించ వచ్చునని తెలియజేశారు. ఫిబ్రవరి 10వ తేదీన అల్బెండజోల్ మాత్రలు మింగించనట్లైతే మా అప్ అయిన ఫిబ్రవరి 17న మింగించాలని కోరారు.

అన్నిలైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో చుంచుపల్లి మండల ఎం ఈ ఓ . బాలాజీ , ఐ సి డి ఎస్ సి డి పి ఓ విజయ కుమారి , ఆరోగ్య విస్తరణ అధికారి (హెచ్ ఈ ఓ) కె. వెంకటేశ్వర్లు , ఈ సి డి ఎస్ సూపర్వైజర్ చంద్రకళ , హెల్త్ సూపర్వైజర్ చిట్టెమ్మ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

# ఫలించిన బజారు హమాలీల పోరాటం.....!

### సిఐటియు పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**కార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25% రేట్లను సాధించుకున్నారు. భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల వాతావరణం లో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంటు గడువు పూర్తి కావడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ కి నోటీస్ ఇచ్చి రేట్ల కోసం కార్మికుల సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలితో పూట గడవని కార్మికులు అనారోగ్య బారిన పడితే ఆదుకునే వారే ఉండటం లేదని అన్నారు. బజారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి బజారు హమాలీల కు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల పట్ల వర్తక సంఘం వ్యాపారులు కూడా సానుకూలంగా ఉండాలని కార్మికుల బాధలు కష్టాలను అర్థం చేసుకోవాలని కోరారు ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మచారి సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు నేకరికంటి నాగరాజు సాగ్రాప్ కామర్స్ బాధ్యులు సోమశేఖర్ దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్ బచ్చు శ్రీనివాస్ చారు గుండ్ల శ్రీనివాస్ రేపు ఆకుల శ్రీను కార్మికులు అంబటి అర్జున్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులు సంఘం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు పెన్షనర్స్ కు సంబంధించిన నెలవారీ భత్యం రావటానికి విశేష కృషి సల్పి ప్రభుత్వాలను ఒప్పించి పెన్షన్ మంజూరి చేయించిన ఘనత డి.ఎస్. నఖారా కి దక్కుతుంది. ఈ సందర్భంగా అతనికి విశ్రాంత ఉద్యోగులు అందరూ వారి సేవలను గుర్తుచేసుకుని పెన్షనర్స్ డే గా జరుపుకొని వారి సేవలను కొనియాడారు. ఇందులో భాగంగా సీనియర్ విశ్రాంత ఉద్యోగులు 18 మంది ని దుస్సాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమం నిర్వహణ గురించి విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు భూషణ్ రావు మాట్లాడుతూ నకారా చిత్రానికి పూలమాలతో సత్కరించి సంఘం చేస్తున్న విశిష్ట సేవలు కంటి ఆపరేషన్స్ , అర్తో సేవలు, అన్నదానం, లైఫ్ సర్టిఫికెట్ కాంప్స్, పేదలకు ఆర్థిక సహాయం, మరియు ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకన్న, సెక్రటరీ, హనుమంత్ రావు,తిప్పన సిద్దులు, లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, రాష్ట్ర భాద్యులు శరత్, డాక్టర్ విజయా రావు, జిల్లా అధ్యక్షులు జాన్ వెస్లి, అనంద కుమార్ , ప్రసాద్ శ్రీ విష్ణు రావు ఏ టి ఓ, మాణిక్య కుమారి, తులసీదాస్, ప్రజా నాయకులు వెంకట రెడ్డి, రమాకాంత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి లో 2వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహొత్సవాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన మరియు అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహొత్సవములు తేది 06.02.2025 న ప్రారంభించ బడినవి. 2వ రోజు ప్రతిష్టా మహొత్సవములో "గణపతి పూజ, అగ్నిమధనము, అగ్నిప్రతిష్టా, షాట్సత్రం మూలమంత్ర హెూమములు 10-30నిఎఎలకు భక్తులు పసుపు బట్టలతో నీళ్ళ బిందెలతో ఊరేగింపుగా దేవాలయమునకు చేరుకొని ప్రదక్షిణలు అనంతరం ప్రతిష్టా మూర్తులకు జలాధివాసము నిర్వహించినారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమపూజ నిర్వహించినారు. శుక్రవారమును పురస్కరించుకొని అమ్మవారికి వంచామృతాభిషేకం, అనంతరం వంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. చండీహెూమం చతుర్దిక్షసహిత సర్వతో భద్ర మంటపహెూమములు, నీరాజన మంత్రపుష్పం చత్వుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. అదేవిధంగా శనివారం రోజున ఉదయం 8-00 గంటలకు "గణపతి పూజ, కర్మణ: పూణ్యాహవచనము, పంచామృతపంచగవ్య అధివానము, మూలమంత్ర హెూమములు 10-30 ని?లకు ప్రతిష్టా మూర్తులకు క్షీరాభిషేకము కలదు కావున భక్తులు స్వహస్తములతో చేసుకోవచ్చును. మధ్యాహ్నం ప్రభూత బలిహరణ అనంతరం ప్రతిష్టామూర్తుల గ్రామోత్సవము నిర్వహించబడును అని తెలిపారు.

# హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన శిబిరము.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**భద్రాచలంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కు సైబర్ నేరాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల యొక్క సైబర్ నేరాలు మరియు వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి చర్యలు, ఆన్‌లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టు మరియు ఆన్లైన్లో మోసానికి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై హెల్ప్ ఏజ్ ఇండియా నుంచి వచ్చిన శ్రీ శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం శాఖ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వారు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం వయోవృద్ధుల కి ఎంతో ఉపయోగకరం అని అలాగే భద్రాచలం పట్టణంలో ఈ మధ్య జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ గురించి సభ్యులకి తెలియజేశారు. అలాగే ఇలాంటి కార్యక్రమా లని వృద్ధులకు ఇంకా నిర్వహించాలి అని చెప్పారు. ఈ




కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. మాదిరెడ్డి రామ్మోహనరావు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ. ముత్తయ్య. పంపన సత్యనారాయణ. వీరభద్రరావు, ఐలయ్య. అక్కయ్య. దుర్గాప్రసాద్. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. బద్రీనాథ్. అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు సీనియర్ సిటియన్స్ కూడా ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు కోళ్ల నాగేశ్వరరావు , అల్లాడి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు.

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని.
ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటారని మాట్లాడినారు.

# మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి .

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 7.** దేశంలో ఎక్కడా లేనివిధంగా జనాభా ప్రతిపాదక బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగనన చరిత్రత్మకమని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని.
ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటామని అన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం.



- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద.
- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 07,** టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరి కీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళద్దాల పంపిణీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**
సింగరేణి వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పరిసర గ్రామాలైన రామానుజవరం, విజయనగరం, తిరపురం మరియు బెస్తగూడెం గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు పూర్తి అయిన వారికి శు క్రవారం నాడు రామానుజవరం గ్రామ పంచాయితీ ప్రాంగణంలో కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ఏటా లక్షల రూపాయిలు వెచ్చిస్తూ పట్టణ మరియు పరిసర గ్రామాల మౌలిక సదుపాయాల కల్పిస్తూ ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తు ఉంది. ఆ క్రమంలో రామానుజవరం, విజయనగరం, తిర్లపురం మరియు బెస్తగూడెం గ్రామాల్లో ప్రజలు కంటి సమస్యలతో బాధ పడుతున్నారని మా దృష్టికి వచ్చింది. కళ్ళుండి చూడలేని వారి పరిస్థితి ఎంత దయానికంగా ఉంటుందో అర్ధం చేసుకోగలమని వారికి దృష్టి తెప్పించాలని సదుద్దేశము తో గాను ప్రభుత్వ వైద్య విభాగం సౌజన్యంతో 130 మంది వృద్ధులను, మహిళను ఉచిత భోజన మరియు రవాణా వసతులు కల్పిస్తూ హైదరాబాద్ పుష్పగిరి ఆసుపత్రి నందు కంటి పరీక్షలు, చికిత్సలు అందించడం జరిగింది. కంటి చికిత్సలు విజయవంతం అవ్వడంతో సింగరేణి నిధులు రూ.1,50,000/- లు



వెచ్చించి వారికి నాణ్యమైన కళ్ళద్దాలను ఈ రోజు అందించడం జరిగింది. మరలా చూపు వచ్చిన వారి కళ్ళలో ఆనందం నాకెంతో సంతృప్తినిచ్చింది. డాక్టర్ గారి సలహా ప్రకారం కంటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా బిపి, షుగర్ పెంచుకోకుండా ప్రతి రోజు పౌష్టిక ఆహారం తీసుకుంటూ కళ్లని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ , ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్ జికెసి శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , సింగరేణి వైద్యులు డా. శేషగిరి రావు , ప్రభుత్వ కంటి వైద్య అధికారి సంజీవ రావు, డివై. పిఎం పిబి అవినాష్ , సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య, రామానుజవరం మాజీ సర్పంచ్ సతీశ్, తిర్లపురం గ్రామ పెద్ద కామరాజు, సింగరేణి ఆసుపత్రి మ్యాట్రిన్ సారహ్, రామానుజవరం పంచాయితీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# పెద్దమ్మతల్లి గుడి ప్రాంగణంలో శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 07,**పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం లోని శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణం లో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న



సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రతిష్ఠా మూర్తులకు జలాధివాసము కార్యక్రమం చేపట్టిన సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**
సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (రిజిస్ట్రేషన్ నం. 7856/2001) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయం లో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో ఘనంగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి కే సి హెచ్ పి ఇంచార్జ్ మదన్ నాయక్ డి జి ఎం, ఎస్ ఓ, టు, జి ఎం శ్యామ్ సుందర్ ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ , రమేష్, దశత్, కృష్ణ,హరిలాల్ జగన్,రామదాస్,నాగేందర్ కిరణ్ బాలాజీ, శ్రీహరి నాయక్,సురేష్ మహేష్ మరియు గిరిజన సంఘం ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఇస్లావత్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని, ఉద్యోగుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు, సింగరేణి గిరిజన ఉద్యోగులు ఉత్పత్తి ,ఉత్పాదక పెంచడం భాగస్వాములు అవుతారని సంస్థ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.

# టియుసిఐ జిల్లా మహాసభను జయప్రదంచేయండి.

- సమాన పనికి సమాన వేతనం అమలు చేయండి
- టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 07,** మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి, లేదా కార్మికులకు కనీస వేతనం 26 వేల జీతాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభ ఈనెల 16న కొత్తగూడెం జిల్లా కేంద్రం ఉర్దూగర్లో జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు ఇల్లందు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు ఇల్లందు ఏరియా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచింది అన్నారు. కనీసం పారిశుద్ధ కార్మికులకు జీతాలు పెంచకపోవడం సరికాదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం, మునిసిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు కార్మికులను విభజించారని వంచించారని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 16న కొత్తగూడెంలో జరుగు జిల్లా మహాసభకు మున్సిపల్ కార్మికుల తో పాటు అన్ని రకాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో, టియుసిఐ ఇల్లందు ఏరియా నాయకులు, మాట్ల శ్రీను, బోయపొత్తుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ రాష్ట్ర నాయకులు కుమార్, భూలక్ష్మి, సంధ్య, భాగ్యమ్మ, శైలజ, శ్రీధర్, రవి, ఎండి రఫీ, రాజేష్, రాజమ్మ, రమ పుష్ప స్వప్న, మల్లయ్య మహేష్, శంకర్ నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఏరియాలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపం.

**ప్రారంభోత్సవం చేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 07,**శు క్రవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టారాగమయి సలహా, సూచనల పై సత్తుపల్లి ఏరియాలోని అర్బన్ పార్క్ నందు వీధి కుక్కల బారి నుండి దుప్పులను రక్షించుట కొరకు మరియు దుప్పుల సంరక్షణార్థం అర్బన్ పార్క్ చుట్టూ కోటి రూపాయల వ్యయంతో ఫెన్సింగ్ నిర్మాణ కార్యక్రమమునకు శంకుస్థాపన చేశారు.
అనంతరం జేవిఆర్ ఓసి నందు పది లక్షల వ్యయంతో నిర్మించిన డంపర్ మరియు డోజర్ వాహనాల బ్యాటరీ చార్జింగ్ రూమ్ ను ప్రారంభించారు అలాగే జేవిఆర్ డిస్పెన్సరీ నందు 35 లక్షల వ్యయంతో అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం లో జే.వి.ఆర్. ఓ.సి కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని అన్నారు అలాగే సత్తుపల్లి లో పనిచేయుచున్న ఉద్యోగులు ఆర్థోపెడిక్ (ఎముకల) అనారోగ్య ఎక్సరే కొరకు సత్తుపల్లి నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు వెళ్ళుటకు ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థం ఈ అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్ ను జేవియర్ డిస్పెన్సరీ నందు ఏర్పాటు చేశామని తెలిపారు, ఉద్యోగస్తుల సంక్షేమ కార్యక్రమాల నందు సింగరేణి సంస్థ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు సత్తుపల్లి ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సత్తుపల్లి ఏరియా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహాలత, జె.వి.ఆర్. ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాస్, జేవిఆర్ ఓసి ఫిట్ సెక్రటరీలు నరసింహా రావు, రామారావు, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ కే దేవదాస్, సివిల్ సంబంధిత అధికారులు రవికుమార్, నవీన్, రవీందర్ మరియు ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం అధ్యక్షురాలను సన్మానించిన సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),.ఫిబ్రవరి 07,** భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం అధ్యక్షురాలు జాస్తి గంగా భారతి ని ఘనంగా సన్మానించిన పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి. భద్రాచలం ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి అధ్యక్షురాలుగా జాస్తి గంగా భారతి ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా శాల్వాతో సన్మానించిన గాదె మాధవరెడ్డి.

గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని వచ్చే మహాశివరాత్రి కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహించే విధంగా చేయాలని అలాగే పదవీకాలం లో భక్తులకి సౌకర్యవంతంగా దర్శనం జరగాలని అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో ముందుండాలని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరిచే విధంగా భక్తులకి ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు శివకోటి విశ్వనాథ శర్మ.. మణికంఠ సాయి.. శ్రీను. అటెండర్ రమణ.. శారద.. లక్ష్మమ్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## పేరూరు లో గుడుంబా పట్టివేత



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలో ఏడో తారీఖు సాయంత్రం ఐదు గంటలకు పేరూరు ఎస్సై తమ సిబ్బందితో కలిసి పేరూరు గ్రామంలో నిర్వహించగా ఎస్సై కి వచ్చిన సమాచారం మేరకు పర్షిక నరసింహారావు తండ్రి పేరు పాపారావు ఇంటి పరిసరాలలో తనిఖీ నిర్వహించగా 20 లీటర్ల నాటు సారా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా పై పంచునామ నిర్వహించి కేసు నమోదు చేశారు.

ఈ తనిఖీలలో పేరూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గుర్రం కృష్ణ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ,సాంబమూర్తి పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, మారేష్, ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా వాజేడు నుండి ఏటునాగారం తరలిస్తున్న గ్రావెల్ ని నిలిపివెయ్యాలి



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్:** ములుగు జిల్లా వాజేడు మండల అఖిలపక్షం ( కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం ) పార్టీలు ఉమ్మడిగా అక్రమంగా వాజేడు నుండి ఏటునాగారం తరలిస్తున్న గ్రావెల్ ని నిలిపివెయ్యాలని వాజేడు తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం రెవెన్యూ పరిధిలో 2/6,14/3,34/2,2/5,1/4 ఈ సర్వే నెంబర్లలో గ్రావెల్ తోలుకొనుటకు తాసిల్దార్ అనుమతించినప్పటికీ మైనింగ్ ఏడి వారి పర్మిషన్ ఇచ్చి ఉన్నారు కానీ సదరు గుత్తేదారు పైన సూచించిన సర్వే నెంబర్లలో మైనింగ్ చేయకుండా తాసిల్దార్ సూచించిన జియో క్వారీ ఆర్డినేటర్ పరిధి దాటి అక్రమంగా మండలం నుండి ఎటునాగారం మండలానికి గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండు కొడుతున్నారు. అందువలన గుత్తేదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ఫిర్యాదు చేసింది ఈ కార్యక్రమంలో వాజేడు అఖిలపక్ష కమిటీ సభ్యులు, కే వి వి ఎస్ ఎన్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, పి రామకృష్ణారెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కే రఘువత్తయ్య సిపిఎం కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా కార్యక్రమం

- రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు ఆధ్వర్యంలో
- చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన ఎన్పి ఆర్డి సభ్యులు
- కేంద్రం 300 నుండి 5 వేలకు పెన్షన్ పెంచాలి.
- అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలి.
- కేంద్ర బడ్జెట్లో దివ్యాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలి.




**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 7:**పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం 300 నుండి 500 వరకు దివ్యాంగులకు పెన్షన్ పెంపొందించాలని డిమాండ్ చేస్తూ ... వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆడి వయ్య ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1000 మంది వికలాంగులు హాజరు అవుతున్నారు.దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారు. డబ్ల్యుహెచ్ఎ లెక్కల ప్రకారం 16శాతం మంది వికలాంగులు ఉన్నారు. 2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. నిత్యావసర సరకుల ధరలు 300 రెట్లు పెరిగినవి. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ స్కీమ్ వికలాంగులందరికి వర్తింపచేయాలి. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలి. 2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్ పథకం అమలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఫలితంగా 2024 సంవత్సరం పూర్తి అవుతున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలన 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం,నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. 2016 ఆర్పిడి చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలి. 2016 ఆర్పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు 10 ఏండ్ల నుండి చైర్మన్స్ నియమించడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అందని ద్రాక్షగా మారుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వలన వికలాంగులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

**న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎన్పిఆర్డి డిమాండ్.**

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వాటా 300 రూపాయలను 5000లకు పెంచాలి. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయాలి,రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా చట్టాన్ని చేయాలి. ప్రతి ఏటా 15 శాతం పెన్షన్ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలి,ఉపాధి హామీ పథకంలో వికలాంగులు చేయడానికి అనువుగా ఉన్న పనులను గుర్తించి పని కల్పించాలి. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి,ఆ వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలి,అన్ని రకాల రైలులలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్దరించాలి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యుడిఐడి కార్డునే గుర్తింపుగా పరిగణించాలి,బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించాలి, వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విద్యా పాలసి చేయాలి,సకలాంగుల క్రీడాకారులతో సమానంగా వికలాంగుల క్రీడాకారులను ప్రోత్సహించాలి. పారా క్రీడాలను అభివృద్ధి చేయాలి,కేంద్ర ప్రభుత్వ శాఖలాన్ని వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలి.2016 ఆర్పిడి చట్టంతో పాటు ఇతర వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. 2016 ఆర్పిడి చట్టం చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు చైర్మన్ లను వెంటనే నియమించాలని పలు రకాల డిమాండ్లతో ఈ నెల 10న ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద భారీ బహిరంగ సభ తో తమ డిమాండ్లను వ్యక్తపరుస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు



**ఫిబ్రవరి 07 ( సీ కే న్యూస్) చేగుంట :**నులి పురుగుల, కుష్టు వ్యాధి అవగాహన ప్రచారం

మెదక్ జిల్లా చేగుంట మండలంలోని, పలు విద్యాసంస్థలలో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగుల గురుంచి అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే కుష్టు వ్యాధి అవగాహన ప్రచారం చేయడం జరిగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ మెదక్ జిల్లా, ఆదేశాల మేరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం భాగంగా చేగుంట మండలం లో డాక్టర్ అనిల్ కుమార్, ఎం పి హెచ్ ఎ ఎఫ్ కరణం నాగమణి ఆధ్వర్యంలో చేగుంట లోని మోడల్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల నివారణకి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే కుష్టు వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉన్నచో, తెలిసినవారైనచో వారికి సమాచారం అందించగలరని విద్యార్థులకు తెలుపడం అయినది. దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో చేయాల్సిన వాగ్దానము చేయించినారు. వాగ్దానం ప్రకారం నా కుటుంబంలో లేదా పొరుగువారిలో లేదా కమ్యూనిటీలో ఎవరికైనా చర్మం పైన స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు తెలియక పోయినట్లయితే లేదా కుష్టి వ్యాధి కారణంగా కనిపించే అంగవైకల్యం ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు ఇస్తానని మహాత్మా గాంధీ వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా సొంత కుటుంబ సభ్యుల లాగా భావించి వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని మరియు ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టు వ్యాధి పూర్తిగా న్యాయమవుతుంది సత్వర చికిత్స వలన అంగవైకల్యాలని నివారించవచ్చు మరియు కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు, కుష్టు వ్యాధికి సంబంధించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చేస్తాను.

మాహత్మ గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టివ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఇట్టి కార్యక్రమంలో, డాక్టర్ అనిల్ కుమార్, సిహెచ్ఓ సంపతి, ఎం పి హెచ్ ఎ ఎఫ్ కరణం నాగమణి, ఆశ వర్కర్ షేకమ్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, అనిత, రమేష్ శివకుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామపంచాయతీలో ఆజోల్ల గడ్డి పెంపకం చేపట్టాలి పశువులకు బలవర్ధకమైన ఆహారం



**మంచిర్యాల జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 07** రోజు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి కిషన్ చెన్నూరు మండలంలోని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు అజోల గడ్డి పెంపకం లంబడిపల్లి పాఠశాల ప్రహరీ గోడలు కాచంపల్లి నర్సరీ నిర్వహణ ఆస్నాద్ పొన్నారం ఉపాధి హామీ పనుల పరిశీలన మొదలగు వాటిని పరిశీలించి ఇందులో ముఖ్యంగా అజోలా గడ్డి పెంపకం వలన పశు గ్రాసం తో రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని రైతులు దీనిని ఉపయోగించుకోవాలని తెలియజేయడం అదేవిధంగా నర్సరీలో నిర్వహణ పనులు సక్రమంగా జరగాలని ప్రతిరోజు రెండు సార్లు నీళ్లు పోయాలని ప్రతిబెడ్ లో మొక్కలు జర్మినేషన్ వచ్చేటట్టు చూసుకోవాలని జూలై ఫస్ట్ వీక్ వరకు మొక్కలు గ్రామాలలో పంపిణీకి సిద్ధం చేసుకోవాలని ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ప్రతి గ్రామం లో పనులు ప్రారంభించాలని సూచించారు ఏపీ ఓగంగాభవానిని ఆదేశించారు ప్రతి రైతు పొలంలో ఫాంపాండ్ వేసుకోవాలని ప్రతి గ్రామపంచాయతీలో పౌల్ట్రీ ఫార్మ్ కోళ్ల పెంపకం ఆవుల పెంపకం సంబంధించిన షేడ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలని వీరి వెంట ఎంపీడీవో మల్రిపల్లి మోహన్, చెన్నూర్ ఏపీవో ఉపాధి హామీ గంగాభవాని ఈసీ శ్రీ చంద్రశేఖర్ టీఎస్ వెంకటేష్ రవీందర్ రవి పాల్గొన్నారు



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు నూతన మున్సిపల్ కమిషనర్

**పెబ్బేరు ఫిబ్రవరి07 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని వనపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# యంత్రాలను వినియోగించి, లక్ష్యాలను అధిగమించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.శుక్రవారం ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారుల కు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-1 ముందు ఉంటుందని, ముమ్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం బ్రేక్ లో ఉన్న కోమట్సు డంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థ కు సుమారు కోటి రూపాయలు అదాచేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హారిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్య నారాయణ, పిట్ కార్యదర్శులు డి.టి.రావు, సదానందం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం




**హైదరాబాద్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన పేదలు పొట్టకూటి కోసం ఉదయాన్నే నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు మిరపకాయలు కోయటానికి ఆటోలో వెళుతూ ఉండగా కనపర్తి దగ్గరకు వెళ్ళేసరికి అతివేగంగా వస్తున్న ఒక లారీ ఆటోని క్రాస్ చేస్తూ జరిగిన ప్రమాదంలో 18 మంది పేద వలస కూలీలు ప్రమాదానికి గురి అయ్యారు. తదుపరి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకురాగా ఒకరికి ఇబ్బందికరంగా ఉందని కొంతమందికి కాళ్లు చేతులు విరగటాన్ని చెప్పిన వైద్యులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన విషయాలపై జాన్ పాల్ పరిశీలించారు. అనంతరం జాన్ పాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వలస కూలీలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం నీరు గారి పోవటం, ఆపదకు పేదలకు ఉపయోగపడకటం వలన, వలస కూలీలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు పొట్టకూటికోసం ప్రతిరోజు ఉదయాన్నే వందలాదిమంది పేదలు ప్రయాణం చేయాల్సిన

అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని జాన్ పాల్ అన్నారు. అలాగే ప్రతిరోజు హైవేలలో యాక్సిడెంట్లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వం వలస కూలీలలో అరికట్టటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇటువంటి ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు పుస్తేల జయరావు, కొండా ప్రకాష్ తదితరులు వున్నారు.

# నకిలీ డాక్యుమెంట్లతో భూఆక్రమణ : ఇద్దరు వ్యక్తుల అరెస్టు..




**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ వరగంటి రవి, తెలిపిన వివరాల ప్రకారం. ఎండి ఆరిఫ్ఉద్దీన్ అనే వ్యక్తి తనకు ఉన్నటువంటి సర్వేనెంబర్ 464 ప్లాట్ నెంబరు 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు, కాటిపల్లి సంధ్య, కాటిపెల్లి లక్ష్మి, లు అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని భూమి యజమాని ఎండి ఆరిఫ్ఉద్దీన్, పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ వరగంటి రవి తెలిపారు. వీరికి మద్దతుగా సామాజికవేత్త ముసుగులో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే వ్యక్తులు భూ యాజమానిని భయభ్రాంతులకు గురిచేసినట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకే వీరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా శిక్ష తప్పదని సామాజికవేత్త ముసుగులో అక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఇలాంటి న్యూసెన్స్ క్రియేట్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులు తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తలదూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేసి వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో జమ్మికుంట పోలీస్ స్టేషన్లో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు,ల పై కేసు నమోదు చేశామన్నారు, చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుక పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే అలాంటి వారిపై ఉపేక్షించేది లేదని సిఐ వరగంటి రవి విలేకరుల సమావేశంలో తెలిపారు

# నవీ ముంబలో డ్రగ్ సిండికేట్ గుట్టు రట్టు



రూ.200 కోట్ల విలువైన వివిధ నిషేధిత పదార్థాలను స్వాధీనం

నవీ ముంబలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో.. డ్రగ్ సిండికేట్ గుట్టు రట్టు చేసింది. శుక్రవారం అధికారులు దాడులు చేసిన దాదాపు రూ.200 కోట్ల విలువైన వివిధ నిషేధిత పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నలుగురిని అరెస్టు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. విదేశాలలో ఉన్న ఓ బృందం ఈ సిండికేట్‌ను నిర్వహిస్తున్నారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న కొన్ని మాదకద్రవ్యాలను కొరియర్, చిన్న కార్గో సేవల ద్వారా అమెరికా నుండి నిందితులు ఇక్కడికి తరలించినట్లు తెలిపారు.గత నెలలో ఆస్ట్రేలియాకు పంపాల్సిన పార్శిల్ నుండి 200 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని, నవీ ముంబైకి డ్రగ్ మూలాన్ని ట్రాక్ చేయడం ద్వారా సిండికేట్‌ను ఛేదించామని అధికారి వెల్లడించారు.గత వారం నవీ ముంబై నుండి 11.54 కిలోల కొకైన్, హైడ్రోపోనిక్ కలుపు 200 ప్యాకెట్ల(5.5 కిలోలు)ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కారం చేయాలి.

**కమాన్ పూర్:** :సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పలువురిని కలవడం జరిగిందని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య తెలిపారు.

సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియషన్ సెక్రటరీ యం రమాకాంత్ మరియు బి ఎం ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

ని కలిసి సింగరేణి ఫెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. అనేక నష్టాలతో సతమతమవుతూ ఉన్న సింగరేణిని,ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి యాజమాన్యం యొక్క ఆదేశాలతో పని చేసి తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యం మయి భారత దేశానికి వెలుగులు ఇచ్చి మరియు అనేక లాభాలు వచ్చే విధంగా 30నుండి 40 సంవత్సరాలు సింగరేణి లో పనిచేసి పదవిరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు చాలి చాలని పెన్షన్ మరియు సరియిన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియ చేస్తూ ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం ఇవ్వడం జరిగింది.

పాల్గొన్న వారు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య,ట్రెసరర్ వంగా రాజసమ్మయ్య, నాయకులు కొండ సమ్మయ్య,ప్రతాప్ రెడ్డి,కి పి యచ్ ఐలయ్య,నూనె రాజేశం,వేపచెట్టు రాజయ్య, బండారి రాజయ్య,ఎ. సంపత్ కుమార్,మంతిని పోషం పాల్గొన్నారు.

# అర్టీసీ బస్సులో వ్యక్తి మృతి

**విజయనగరం:** విజయనగరం జిల్లా గజపతినగరం సమీపంలో ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి చెందాడు. మృతుడు మెంటాడ మండలం పెదమేడపల్లికి చెందిన . మార్పిన రామారావు (57) గా గుర్తించారు. అనారోగ్యంతో బారిన పడ్డ రామారావు ను భార్య వైజాగ్ తీసుకువెళ్లే క్రమంలో మృతి చెందాడు. జక్కువ నుండి విజయనగరం వస్తున్న పల్లె వెలుగు బస్సు ఎక్కారు. గజపతినగరం మండలం మదుపాడ సమీపంలో అనారోగ్యంతో మృతి చెందాడు ...

# గంజాయి తరలిస్తూ పట్టుబడిన విలేకరులు

**బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తో పాటు మరో ఇరువురు అరెస్టు**

**ప్రెస్ మాటున నకిలీల దంధాలు**

జర్నలిజం పేరుతో పేస్ స్టిక్కర్లు తగిలించుకొని అక్రమ దందాలకు వసూళ్లకు పాల్పడుతూ జర్నలిజం వృత్తిని అపహాస్యం పాలు చేస్తున్న దుర్మార్గులు చట్టం దృష్టిలో తప్పించుకోలేరన్నదానికి నిదర్శనంగా అక్రమంగా గంజాయిని తరలిస్తూ ముఠా భద్రాద్రి జిల్లాలో పట్టుబడిన సంఘటన గురువారం రాత్రి వెలుగు చూసింది. వివరాలలోకి వెళ్తే..

భద్రాచలంలోహైదరాబాద్ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారం గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ దగ్గర జరిపిన వాహనతనిఖీల్లో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, అతని సోదరుడు పండగ వెంకటేశ్వర్లు, మరో వ్యక్తితో కలిసి కారులో తరలిస్తున్న గంజాయితో పట్టుబడ్డాడు.

భద్రాచలం ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తూ, అనేకమంది అనేక సందర్భాల్లో పోలీసులకు పట్టుబడిన సంఘటనలు జరుగుతున్నాయి. పాత్రికేయులే గంజాయి తరలిస్తూ, పట్టుబడటం తీవ్ర సంచలనం సృష్టించింది. హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ అధికారులు స్థానిక బ్రిడ్జి చెక్ పోస్ట్ వాహనాలు తనీఖీలు చేసే సమయంలో వచ్చిన హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 ఆస్టా(నంబర్: ంఖ37 ఃజ 5216) కారును తనిఖీ చేశారు. ఆ కారులో ఉన్న 81.950 కిలోల ఎండు గంజాయి వారికి లభ్యమైంది. ఆ గంజాయి తరలిస్తున్న ఆకారులోని ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని విచారించిన నార్కోటిక్స్ అధికారులు వారి వివరాలు రాబట్టారు. వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు (సూర్య పత్రిక విలేకరి) పట్టుబడ్డాడు. అతని తమ్ముడు మరో విలేకరి పండగ వెంకటేశ్వర్లు (తెలంగాణ కేసరి పత్రిక), ఛత్తీస్ గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, కుంట తాలూకా మర్లగూడ గ్రామానికి చెందిన మడవినంద కూడా పట్టుబడ్డారు. కారు, గంజాయి తో సహా స్వాధీనం చేసుకున్న అధికారులు వాటితోపాటు నిందితులను భద్రాచలం టౌన్ పోలీసులకు అప్పగించి వివరాలు వెల్లడించారు.

**పక్క జిల్లాల్లో ప్రెస్ అని తిరిగే వారి పై పోలీసులు దృష్టి సారించాలి**

అక్షర పరిజ్ఞానం సామాజిక అవగాహన కనీస విద్యార్హతలు లేని అనేకమంది జర్నలిజనీ ముసుగు తొడుక్కొని చేస్తున్న ఆగడాలు చీకటి మాటు దందాలు అనేకం. సమాజంలో జర్నలిజం వృత్తిగా జీవిస్తున్న వారికి మచ్చ తీసుకొచ్చే విధంగా కొనసాగుతున్న ఈ కార్యకలాపాలపై గతంలో పోలీస్ శాఖ డేగ కన్ను వేసినా కంచె చేను వేసిందన్న చందంగా ఆ శాఖలో ఉన్న కిందిస్థాయి ఉద్యోగులే ఈ నకిలీరాయులకు కాసులకు కక్కుర్తి పడి సహకరిస్తుండడంతో చాప కింద నీరులా జిల్లాలో ఈ జర్నలిస్ట్ ప్రెస్ అనే స్టిక్కర్లు ద్విచక్ర వాహనంతో పాటు బీఎండబ్ల్యూ కార్లకు కనిపిస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుంది.

# మంత్రులకు ర్యాంకులు ఇచ్చిన సీఎం చంద్రబాబు

**అమరావతి:** :మంత్రుల పనీతీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి ర్యాంకులిచ్చారు. దస్త్రాల క్లియరెన్స్ లో తొలిస్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్, ఆఖరిస్థానంలో వాసంశెట్టి సుభాష్ వున్నారు. రెండు, మూడు స్థానాల్లో కందుల దుర్గేష్, కొండపల్లి, నాలుగు, ఐదు స్థానాల్లో మనోహర్, డోలా బాలవీరాంజనేస్వామి, ఏడు, ఎనిమిది స్థానాల్లో సత్యకుమార్, లోకేష్ వున్నారు. 9, 10 స్థానాల్లో బీసీ జనార్ధన్రెడ్డి, పవన్ కల్యాణ్, 11, 12 స్థానాల్లో సవిత, కొల్లు రవీంద్ర, 13, 14 స్థానాల్లో గొట్టిపాటి రవికుమార్, నారాయణ, 15, 16 స్థానాల్లో టీజీ భరత్, ఆనం రామనారాయణ రెడ్డిలు ఉన్నారు. 17, 18 స్థానాల్లో అచ్చెన్నాయుడు, రాంప్రసాద్ రెడ్డి, 19, 20 స్థానాల్లో గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, 21, 22 స్థానాల్లో అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, 23, 24 స్థానాల్లో కొలుసు పార్థసారధి, పయ్యావుల కేశవ్ వున్నారు.

# కూతురిని వేధించిన వాడిని హతమార్చిన తండ్రి

**నందికొట్కూరు:** కూతురిని వేధించిన వ్యక్తిని తండ్రి రాడ్డుతో కొట్టి దారుణంగా హత్య చేసారు... నందికొట్కూర్ వాసి షేక్ అబ్దుల్ రహమాన్ కూతురిని అలీ ఖాన్(36) అనే వ్యక్తి వేధించాడు. ఈక్రమంలో చిన్నచింతకుంట మండలం తిరుమలాపూర్లో ఈరోజు మళ్లీ ఆమెను వేధించాడు. దీంతో విషయం తెలుసుకుని.. నా కూతురిని వేధిస్తావా అంటూ అలీని బాలిక తండ్రి అబ్దుల్ రహమాన్ రాడ్డు తో కొట్టి హతమార్చాడు. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి విచారిస్తున్నారు.

# అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ పర్యటన

**సంగారెడ్డి:** అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన చేశారు. ఐలాపూర్ రాజ్ గోపాల్ నగర్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిదిలో ఐలాపూర్, ఐలాపూర్ తాండ, చక్రపురి కాలనీలో ప్రాంతాల్లో పర్యటించారు. రాజగోపాల్ నగర్ ప్లాట్ ఓనర్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి సర్వే చేసి తమకు న్యాయం చేస్తామని వ్యక్తం చేశారు. ఐలాపూర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతుండగా హైడ్రో కమిషనర్ తో ముఖిం వాగ్వాదానికి దిగాడు. దీంతో పోలీసులు ముఖిమ్ ను అక్కడి నుండి పంపించారు.

# ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారితో పాటు ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు మరియు కూటమి నేతలు కాకానీ నగర్ కార్యాలయం నుండి నందిగామ మున్సిపల్ ఆఫీస్ కు ర్యాలీగా వచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ చైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు.

# రూపాయికి ఏమైంది.....

డాలర్ చుట్టూ ప్రపంచం తిరుగుతోంది. కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే. కొన్ని ఆఫ్రికన్ కంట్రీస్ కి ఎవరైనా ఫారినర్స్ వెళ్తే లోకల్ కరెన్సీ కంటే డాలర్లే కావాలంటారు. అట్లుంటది డాలర్ తోని. ఇంటర్నేషనల్ గా ఏ ప్రాబ్లమ్ వచ్చినా గిరాకీ పెరిగేది డాలర్ కే. యుద్ధాలైనా, రోగాలైనా.. పాండమిక్ అయినా, ఎండమిక్ అయినా.. ఏదైనా సరే అంతా అప్పుడు డాలర్, బంగారాన్నే నమ్ముకుంటారు. డాలర్ కు భద్రమైన, ఎక్కడైనా చెల్లే కరెన్సీగా నమ్మకం ఉండడం వల్లే ఇది జరుగుతోంది.డాలర్‌ను వదిలించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలాంటి దేశాలకు వర్కవుట్ కావడం లేదు. అయితే డాలర్‌పై అతిగా ఆధారపడాల్సిన పరిస్థితిని మాత్రం తగ్గించుకునే రూట్లు వెతుక్కునే పనిలో భారత్ సహా మరికొన్ని దేశాలు ఉన్నాయి. అలా చేసినా ట్రంప్ కు కోపం పెరుగుతోంది. ఆల్టర్నేట్ కరెన్సీ కోసం చూస్తున్న దేశాలను టార్గెట్ చేసి మరీ ఎక్కడ కొట్టాలో అక్కడే గురి చూసి కొడుతున్నారు ట్రంప్. రూపాయి వాల్యూ పెరగాలన్నా, తగ్గాలన్నా కంటికి కనిపించేవి, కనిపించని ఫ్యాక్టర్స్ ఎన్నో బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తూ ఉంటాయి. ప్రెజెంట్ సిచ్యువేషన్ ఎలా ఉందంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్? తగ్గకపోయినా పరేషాన్ అన్నట్లుగా ఉంది. ఎందుకంటే పడితే ఒకరికి లాభం. పెరిగితే మరొకరి భారం. చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్ల మధ్య రూపాయి నలిగిపోతోంది. అందుకే ఇప్పుడు డాలర్ విలువ 87 రూపాయల 8 పైసలుగా నమోదైంది. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్ టైమ్ లో. ఒక్క డాలర్ 87 రూపాయలు అంటే తేలిగ్గా తీసుకోవడానికి లేదు. రంగంలోకి దిగాల్సిన పరిస్థితే కనిపిస్తోంది.అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఇంతలా తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రెజెంట్ అయితే సిచ్యువేషన్ ను అబ్జర్వ్ చేస్తోంది ఆర్బీఐ. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది చివరి నాటికి ఒక డాలర్ వాల్యూ 90 రూపాయలకు చేరుతుందనీ అంటున్నారు. అలాగే సర్దుకుపోవడమా.. చక్రం తిప్పడమా అన్నది ఆర్బీఐ, మార్కెట్లు, ప్రభుత్వం చేతిల్లోనే ఉంటుంది. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఏ పని చేయాలన్నా డాలర్ల రూపంలోనే చేయాలి. సో మన రుపీస్ ను ఎక్కువగా ఖర్చు చేయాలి. దీంతో ఒత్తిడి సహజంగానే పెరుగుతుంది.ప్రెజెంట్ రుపీ సిచ్యువేషన్ ను కేంద్రం అబ్జర్వ్ చేస్తోంది. అమెరికా డాలర్ విలువ 87ను దాటినా ఎలాంటి టెన్షన్ అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అంటున్నారు. రూపాయి చుట్టూ జరుగుతున్న ఫ్యాక్టర్స్ పై ఆర్బీఐ ఫోకస్ పెంచిందంటున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి ఎందుకు ఇంత క్షీణిస్తోందన్న మ్యాటర్ పై ఫోకస్ పెట్టి కొన్ని విషయాలు గుర్తించారు. ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్ అమ్మేసి, నిధులు తీసుకెళ్లిపోతున్నారు. అందుకే రూపీ మారకపు రేటుపై ఒత్తిడి పెరుగుతోందంటున్నారు ఆర్థిక శాఖ కార్యదర్శి. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్ గా మారి ఉద్యోగ కల్పన పెరిగింది. నిరుద్యోగం తగ్గింది. సో అక్కడి వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నాయి. అందుకే ఫారిన్ ఇన్వెస్టర్లంతా అమెరికా డాలర్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇంట్రెస్ట్ చూపుతుండడంతో మనలాంటి దేశాల నుంచి ఇన్వెస్ట్ మెంట్స్ తీసేసి అక్కడ పెడుతున్నారన్న మాట. జనవరిలో ఏకంగా 48 వేల కోట్లు వెనక్కు పట్టుకెళ్లారు. దీంతో డాలర్ కు డిమాండ్ పెరిగి, రూపాయి డౌన్ అవుతోంది. అటు ముడి చమురు రేట్లు పెరగడం, దాంతో పాటే మన బిల్లు కూడా పెరిగి రూపాయిపైనే ఒత్తిడి పడుతోంది. ఇదే కాదు మనదేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఇది మరో కారణం. అటు రుపీ వాల్యూ తగ్గడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటుకు లేటెస్ట్ గా జవాబు ఇచ్చారు. రూపాయి విలువను మార్కెట్టే నిర్ణయించాలన్నారు. డాలర్‌తో పోలిస్తే, రూపాయి వాల్యూ ఇంతే ఉండాలన్న టార్గెట్ ఏమీ పెట్టుకోలేదన్నారు. సో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండ్ క్లియర్ గా ఉంది. లెట్స్ వెయిట్ అండ్ సీ అని చూస్తున్నారు.మనదేశం చమురు అవసరాల కోసం చాలా వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అలాగే ఎలక్ట్రానిక్ గూడ్స్, యంత్ర పరికరాలనూ చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సిందే. వాటన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరపాలి. అలా చేయడం వల్ల మన ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపై ఖఎఫెక్ట్ పడుతుంది. అలాగే దిగుమతి చేసుకునే వంట నూనెలు, సహజవాయువు, బంగారం, లగ్జరీ కార్లు, గడియారాలు కొనాలన్నా చాలా మోతెక్కిపోతాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఫారిన్ కరెన్సీలో లోన్లు తీసుకున్న కంపెనీలకు భారం పెరుగుతుంది. వడ్డీ, అసలు తిరిగి చెల్లించడం చాలా కష్టమవుతుంది.దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే వ్యాపార సంస్థల లాభాల్లో కోత పడుతుంది. ఖర్చులు తడిసిమోపెడవుతాయి. స్టాక్‌మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు తప్పవు. ఇవే కావు.. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను పంపే తల్లిదండ్రులపై భారం చాలా పెరుగుతుంది. యూనివర్సిటీ ఫీజులు, పిల్లల రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ రూపాయలు పెట్టి వాటిని డాలర్లుగా మార్చి పంపాలంటే తడిసి మోపెడవుతుంది. ఇది భారతీయ తల్లిదండ్రులకు పెను భారమే. లోన్లు, ఇతర అప్పులు ఎక్కువ చేయాల్సి వస్తుందన్న మాట.డాలర్ తో రూపాయి విలువ తగ్గితే మన దేశం నుంచి వస్తువులు, సర్వీసెస్ ఎక్స్ పోర్ట్స్ చేసేవారికి మాత్రం లాభం జరుగుతుంది. మన దేశం నుంచి ఐటీ సేవల ఎగుమతులు చాలా ఎక్కువ. మెడిసిన్స్, వజ్రాభరణాలు, దుస్తులు, ఇంజినీరింగ్ విడిభాగాలు, ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగాల కంపెనీలు మాత్రం ఎక్కువ ఆదాయాలు, లాభాలు నమోదు చేసే వీలుంటుంది. అంటే రూపాయి విలువ తగ్గితే అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చాలా తక్కువ ధరలకు లభించి సరకులకు గిరాకీ పెరుగుతుంది.అంటే బయటి వారు ఒక డాలర్ పెడితే ప్రస్తుత లెక్క ప్రకారం 87 రూపాయలకు ఇచ్చినట్లు లెక్క. ఆ లెక్కన మన వస్తువులు కొనే వారికి చాలా బెనిఫిట్ జరుగుతుంది. అదే సమయంలో మన వాళ్లకు ఆర్డర్స్ కూడా పెరుగుతాయి. మరోవైపు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న మనవారు, మనదేశంలోని వారి కుటుంబీకులకు పంపే నగదు వాల్యూ పెరుగుతుంది. అంటే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మనవాళ్లు 1150 డాలర్లు పంపితే ఇండియాలో అది లక్ష రూపాయల వాల్యూకు సమానం అన్న మాట. చాలా డిఫరెన్స్ ఉంది. సో అక్కడి వాళ్లు పంపితే ఇక్కడి వారి సంబంధీకుల కొనుగోలు శక్తి పెరుగుతుంది.ఫైనల్‌గా డాలర్ తో రూపాయి వాల్యూ తగ్గితే లాభాల కన్నా నష్టాలే ఎక్కువ. అంటే ఎక్కువ మందిపై సరుకుల ధరలు పెరిగి ఎఫెక్ట్ చూపుతుందన్న మాట. అయితే డాలర్ కు ఆల్టర్నేట్ పేమెంట్స్ చేసేందుకు ఇండియా మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అదే సమయంలో రూపాయి కరెన్సీని ఇంటర్నేషనల్ లెవెల్ లో నిలిపే ప్రయత్నాలు అంతగా వర్కవుట్ కావడం లేదు. అన్ని దేశాల బ్యాంకుల కరెన్సీ నిల్వల్లో 60 శాతం వాటా డాలర్లదే ఉంటుంది. ఆ నిల్వలు ఆయా దేశాల సొంత కరెన్సీల వాల్యూపైనా ఎఫెక్ట్ చూపుతాయి.కేంద్ర ప్రభుత్వం రష్యా, యూఏఈలతో పాటు మరికొన్ని దేశాలతో రూపాయల్లో ట్రేడ్ మొదలుపెట్టింది. డాలర్‌పై ఆధారపడటం తగ్గితే డాలర్ నిల్వలను భారీగా మెయింటేన్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. రూపాయికి అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపు సాధించడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నా, అది అంతగా వర్కవుట్ కావడం లేదు. డాలర్, యూరోల మాదిరిగా రూపాయి అందరి ఆమోదం పొందకపోవడమే కారణం. భారత్‌కు భారీ వాణిజ్య లోటు కూడా ఉంది. దీంతో మన రూపాయి విలువపై నెగెటివ్ ఇంపాక్ట్ చూపుతోంది. పైగా డాలర్‌ను వదిలేయడం రష్యా, చైనా వంటి వాటితో పోలిస్తే ఇతర దేశాలకు అనుకున్నంత ఈజీ కాదు.రూపాయిని కాపాడుకోవాలంటే కేంద్రం చేయాల్సింది చాలా ఉంది. దేశంలోనే ఇండస్ట్రియల్ ప్రొడక్టివిటీస్ పెంచాలి. స్వదేశంలో పరిశ్రమలకు ఊతమివ్వాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. ఫారిన్ ఇంపోర్ట్స్ పై ఆధారపడడం తగ్గించాలి. దాంతో డాలర్‌కు గిరాకీ తగ్గి వాణిజ్య లోటు దిగి వస్తుంది. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచి చమురు దిగుమతులను భారీగా తగ్గించాలి. ఎందుకంటే మనం డాలర్లలో చెల్లింపులు ఎక్కువగా చేసేది చమురు కోసమే. ఇందుకోసమే ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం ఖర్చు చేయాల్సి వస్తోంది.యూరో, యెన్, యువాన్ నిల్వలను పెంచుకుని డాలర్‌పై ఆధారపడటం క్రమంగా తగ్గించాలి. రూపాయల్లో వాణిజ్యానికి ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఇప్పటికే కొన్ని దేశాలతో ఈ తరహా ఒప్పందాలు ఉన్నాయి. అది రూపాయికి మంచి పరిణామమే. అయితే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డాలర్‌కు ఆల్టర్నేట్ గా చూసే దేశాలపై 100శాతం టారిఫ్ లు పెంచుతానంటున్నారు. ఇతర దేశాలతో రూపాయితో వాణిజ్యం జరపాలనుకుంటున్న భారత్ ఈ సవాల్ ను ఎలా ఎదుర్కొంటున్నది కీలకం. సో ఫైనల్ గా రూపాయి పతనాన్ని అడ్డుకోవటానికి కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారంగా కనిపిస్తోంది. మరి ఎలాంటి ఎఫర్ట్స్ ఉంటాయో చూడా




# ప్రేమికుల రోజున.. అమ్మాయిలే అబ్బాయిలకు బహుమతులు ఇస్తారు.. ఎక్కడో తెలుసా..!

ప్రేమికుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. కానీ అన్ని దేశాల్లో ఒకే రకంగా ఉండవు. ఒక్కో దేశంలో ఒక్కోలాగా జరుపుకుంటారు. అవేంటో చుద్దాం.. జపాన్‌లో ఫిబ్రవరి 14న అమ్మాయిలే అబ్బాయిలకు గిఫ్టులిస్తారు. మళ్లీ మార్చి 14న అబ్బాయిలు అమ్మాయిలకు నచ్చినవి తిరిగివ్వాలి. దీన్ని 'వైట్ డే' అంటారు. ఇంగ్లాండ్‌లో జాక్ వాలెంటైన్ వేషంలో చిన్నారులకు గిఫ్టులు పంచుతారు. దక్షిణాఫ్రికాలో నచ్చిన వ్యక్తుల పేర్లను భుజాలపై హార్ట్ షేపులో పచ్చబొట్టు పొడిపించుకుంటారు. బ్రెజిల్‌లో ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14 కాదు జూన్ 12. ఈ రోజును 'సెయింట్ ఆంటోనీస్' పేరుతో ప్రేమికుల రోజుగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఫిలిప్పీన్స్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరుగుతాయి.

ఇక సౌదీ అయితే ఏకంగా జైలుకే. ఆరోజు ఎర్ర గులాబీ పట్టుకున్నా.. జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. మన దేశంలో ప్రేమికుల దినోత్సవం రోజున నచ్చిన వారికి తమ ప్రేమను వ్యక్తం చేస్తారు. గిఫ్టులు ఇచ్చిపుచ్చుకుంటారు.

ఈ ప్రేమికుల రోజును వ్యతిరేకించే వర్గాలు కూడా కొన్ని ఉన్నాయి. పాకిస్తాన్లో కూడా వాలెంటైన్స్ డేను కొంతమంది వ్యతిరేకిస్తారు. అక్కడ కొన్ని నగరాల్లో దీనిని అధికారికంగానే నిషేధించారు. ఫ్రాన్స్లో కూడా వాలెంటైన్స్ డే రోజున జరిగే 'లవ్ లాటరీ' విద్వేషాలకు దారితీస్తుండడంతో అక్కడి ప్రభుత్వం నిషేధించింది.

# మందు బాబులకు అలర్ట్:

## ఎండల్లో కూల్ బీరు వేస్తున్నారా.. ఆరోగ్యం దొబ్బుద్ది అంట.. నిజం తెలుసుకోండి..!

ఇక చలికాలం అయిపోయినట్టే. మెల్లగా ఎండలు ముదురుతున్నాయి. కూల్ డ్రింక్స్, ఫ్రూట్ జ్యూసుల కాలం వచ్చేసినట్టే. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే మందుబాబులు ఈ వేసవి తాపాన్ని ఇంకో రకంగా తీర్చుకోవాలని చూస్తారు. ఎండాకాలం మొదలైందంటే బీర్లకి గిరాకీ పెరుగుతుంది. మిగతా ఆల్కహాలిక్ బేవరేజెస్ కన్నా సమ్మర్ లో చల్లటి బీర్లకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది.

అయితే ఎండ ఎక్కువ ఉందనే సాకుతో ఎక్కువ బీర్ తీసుకుంటే మాత్రం ముప్పు తప్పదు. బీరులో నీళ్ళశాతం ఎక్కువగా ఉంటుందని, అది తాగితే సమ్మర్ ఎఫెక్ట్ నుంచి బయటపడొచ్చని చాలామంది చెప్పేస్తుంటారు కానీ.. ఇవన్నీ అపోహలేనట. మందుబాబులు అనుకుంటున్న ట్లుగా వేసవిలో బీరు తాగితే మంచి కంటే చెడే ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి.

ఎక్సర్ సైజ్ లు చేసిన తరువాత చాలామంది బాడీలో వాటర్ కంటెంట్ కోసం బీర్ తీసుకుంటూ ఉంటారు. బీర్ కు బదులు మామూలు నీళ్ల తీసుకున్నా సరిపోతుందట. బీర్ల కంటే నీరే ఎక్కువ చల్లదనం ఇస్తాయట. అంతేకాదు, శరీరం నుంచి చెమట రూపంలో వెళ్ళిపోయిన నీరు తిరిగి రికవరీ



అవుతుంది.నిజానికి బీరు తాగినప్పుడు శరీరం ఎక్కువ నీటిని పొందటం కంటే మూత్రం ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతుంది. ఇలా జరగడం శరీరానికి మంచిది. కాదు. అయితే, ఆల్కహాల్ లేని బీరు తాగినప్పుడు మాత్రం ఇలాంటి ఇబ్బంది లేదు.అందుకే సమ్మర్ లో ఆల్కహాల్ జోలికి వెళ్లకపోవడమే మంచిది అని చెబుతున్నారు.

# కొత్తిమీర తినటం కాదు తాగండి.. 30, 40 రోగాలను ఇట్టే మాయం చేస్తుంది.. తగ్గిస్తుంది..!

కొత్తిమీర వలన ఎన్నో ఉపయోగాలున్నాయి. కొత్తిమీర రసం పొద్దున్నే తాగితే పదికాలాల పాటు ఆరోగ్యంగా బతకొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బరువు సమస్య.. ఎసిడిటీ.. అల్సర్.. ఇన్‌ఫెక్షన్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాయి. వీటితో పాటు కొత్తిమీర రసం వలన కలిగే కొన్ని ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం.

కొత్తిమీరలో అమేజింగ్ హెల్త్ బెనిఫిట్స్ ఎన్నో ఉన్నాయి. ఒంట్లో పేరుకుపోయిన సీసం, అల్యూమినియం, కాడ్మియం, పాదరసం లాంటి ఖనిజాల వల్ల హార్మోన్ల సమతౌల్యం దెబ్బ తింటుంది. వాటిని కొత్తిమీర రసం బయటకు పంపిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పెంపొందించి, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో కూడా చాలా ఉపయోగపడుతుంది.

కొత్తిమీర రసం రోజూ తాగితే కలిగే ప్రయోజనాలు

**కాలేయం పనితీరు బాగుంటుంది.**

డయాబెటిస్ ఉన్న వాళ్లు రోజూ తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

గ్యాస్, గుండెల్లో మంట, అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి.

కారం ఎక్కువగా తినేవాళ్లు కొత్తిమీర జ్యూస్ తాగితే మంచిది.

మెదడు సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

ఈ జ్యూస్ క్రమం తప్పకుండా తీసుకుంటే కంటి చూపు బాగుంటుంది.

ఎముకలను దృఢంగా ఉంచుతుంది.

**వారానికి ఒకసారి తీసుకుంటే**

శరీరానికి ఎ, బి1, బి2, సి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి.

ఐరన్ లోపంతో బాధపడే వారు దీన్ని తీసుకోవచ్చు.

నోటి దుర్వాసనను తగ్గిస్తుంది.

కొత్తిమీర టీ తాగితే రక్తంలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

దీనిలో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫైటో కెమికల్స్ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేసి బరువు తగ్గిస్తాయి.

కండరాల క్షీణత, ఆర్థరైటిస్, గుండె జబ్బులతో పాటు అల్జీమర్, క్యాన్సర్ రాకుండా కొత్తిమీరలోని యాంటీ ఆక్సిడెంట్లు పోరాడతాయి.

నిద్రలేమితో బాధపడేవారు దీన్ని తీసుకుంటే ఆ సమస్య పోతుంది.

తరచూ ఒత్తిడికి గురయ్యేవాళ్లకి కొత్తిమీర రసం మంచి మందు.

దీనిలో పొటాషియం ఎక్కువ. కాబట్టి రక్తసరఫరా మెరుగవుతుంది.

ధమనుల్లో కొవ్వు పెరగకుండా చేస్తుంది. అందువల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

ఈకొలి, స్టాఫిలోకోకస్ బ్యాక్టీరియాల కారణంగా వచ్చే మూత్ర సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది.

కలరా,సాల్మోనెల్లా, లిస్టేరియా, ఫుడ్ పాయిజనింగ్ బారిన పడకుండా రక్షిస్తుంది.

అయితే గర్భిణులు, పిల్లలకు పాలిచ్చే తల్లులు కొత్తి మీర తీసుకోకపోవడం మంచిది



## ఈ చీరతో శ్రీయ మీకు మాటలు రాకుండా చేస్తుంది

# అందమైన నభా చీర కట్టు నడుము ఒంపులు..!



2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లో మంచి పేరు దక్కించుకుంది. ఆ సమయంలోనే స్టార్ దర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం వల్ల టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి ఫ్యూచర్ ఉందని అంతా భావించారు. అయితే కరోనా వల్ల ఈ అమ్మడి కెరీర్ ముందుకు వెనక్కి అయ్యింది. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అత్యధిక సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందని అంతా భావించారు. కానీ కథ రివర్స్ అయ్యింది.ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వచ్చిన ఇమేజ్ నభా నటేష్ కెరీర్‌కి పెద్దగా ఉపయోగపడలేదు. ఆ తర్వాత చేసిన కొన్ని సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. అందుకే ఈ మధ్య కాలంలో ఆచితూచి సినిమాలను చేస్తోంది. ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ రెగ్యులర్‌గా వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందంతో అలరించింది. ఈసారి చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెటిజన్స్ చూపు తిప్పలేక పోతున్నారు. గతంలో ఎన్నో సార్లు మోడ్రన్ డ్రెస్‌లు, స్కిన్ షో చేసే ఫోటోలను షేర్ చేసింది. కానీ ఈసారి చాలా డీసెంట్‌గా చీర కట్టు ఫోటోలతో కన్ను తిప్పనివ్వడం లేదు.

సాధారణంగానే ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లు అందాల ఫోటోలు ఉండగా వైరల్ కాకుండా ఎలా ఉంటాయి. చాలా రోజుల తర్వాత నభా నటేష్ నడుము అందం చూపిస్తూ చీర కట్టు ఫోటోలను షేర్ చేసింది. ఫోటోలు షేర్ అయిన తక్కువ సమయంలోనే భారీ ఎత్తున లైక్స్, షేర్స్ దక్కించుకుంది. నభా నటేష్ చీర కట్టు ఫోటోలు చాలా అందంగా ఉన్నాయని కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే ఇంత అందంగా ఉన్న నభా నటేష్‌ను ఎందుకు సినిమాల్లో తీసుకోవడం లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం తెలుగులో ఒక సినిమా కన్నడంలో ఒక సినిమా చర్చల దశలో ఉందని తెలుస్తోంది. త్వరలోనే తెలుగులో ఈమె నటించిన స్వయంభూ సినిమా విడుదల కాబోతుంది. చీర కట్టు ఫోటోలతో మతి పోగొడుతున్న నభా నటేష్ ముందు ముందు మరిన్ని ఆఫర్లు దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు నటిగానూ మంచి మార్కులు దక్కించుకుంది. కనుక నభా నటేష్ హీరోయిన్‌గా మరిన్ని సినిమాలు చేయాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. చీర కట్టు ఫోటోలలు చూపు తిప్పనివ్వని కారణంగా టాలీవుడ్‌లో కచ్చితంగా భవిష్యత్తులో సినిమాలతో ఈ అమ్మడు బిజీ అయ్యేనా చూడాలి.



## తనీషా ముఖర్జీ వార్డ్‌రోబ్ మీరు వెయిట్ చేస్తున్న ప్రతిదీ

# పూజా హెగ్డేకి డేంజర్ బెల్స్ కంటిన్యూ



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన పూజా హెగ్డే చాలా తక్కువ సమయంలోనే ఫేడ్ ఔట్ అయ్యింది. తెలుగులో ఈమె చివరగా అల వైకుంఠపురంలో సినిమాతో హిట్ కొట్టింది. ఆ సినిమా తర్వాత రాధేశ్యామ్ సినిమా పూజా హెగ్డేకి తీవ్రంగా నిరాశను మిగిల్చింది. ఈ అమ్మడు టాలీవుడ్‌కి దాదాపుగా దూరం అయ్యింది. గత ఏడాది ఈమె నటించిన ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. అంతకు ముందు సంవత్సరం సల్మాన్ ఖాన్‌తో నటించిన కిసీ క భాయ్ కిసీకి జాన్ సైతం డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో పూజా హెగ్డే కెరీర్‌కి డేంజర్ బెల్స్ స్టార్ట్ అయ్యాయి అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేశారు.

పూజా హెగ్డే దాదాపు రెండేళ్ల తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకుంది.

ఈ ఏడాది పూజా హెగ్డే నుంచి మూడు నాలుగు సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఒకటి ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. షాహిద్ కపూర్ హీరోగా నటించిన 'దేవా' సినిమాలో పూజా హెగ్డే నటించింది. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేయడంలో యూనిట్ సభ్యులు సక్సెస్ అయ్యారు. కానీ సినిమా కంటెంట్‌తో మాత్రం ప్రేక్షకులను మెప్పించడంలో విఫలం అయ్యారు. ఇటీవల బాక్సాఫీస్ వద్దకు వచ్చిన దేవా సినిమా మొదటి రోజు నుంచే దారుణమైన కలెక్షన్స్‌ను చూస్తూ వచ్చింది. లాంగ్ రన్‌లో ఈ సినిమా పాతిక కోట్లు వసూళ్లు చేస్తే గొప్ప విషయం అన్నట్లుగా పరిస్థితి ఉంది. దాదాపు రూ.80 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఆ సినిమా ఈ ఏడాదిలోనే అతి పెద్ద డిజాస్టర్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.దేవా సినిమాతో బాలీవుడ్‌లో కాస్త గుర్తింపు వస్తే చిన్నా చితకా సినిమాల్లో నటించాలని ఆశ పడ్డ పూజా హెగ్డేకి పెద్ద షాక్ తగిలింది. గతంలోనూ బాలీవుడ్‌లో పూజా హెగ్డే సినిమాలు చేసింది. అప్పుడు కాస్త పర్వాలేదు అన్నట్లు ఉన్నా.. ఈసారి మరీ డిజాస్టర్ ఫలితాన్ని చవిచూసింది.

టాలీవుడ్‌లో ఆఫర్లు అసలే లేవు. కానీ కోలీవుడ్‌లో మాత్రం ఈ అమ్మడికి ఆఫర్లు ఒక మోస్తరుగా వస్తున్నాయి. సూర్య హీరోగా నటిస్తున్న రెట్రో సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. అంతే కాకుండా తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా నటిస్తున్న చివరి సినిమాలోనూ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. దాంతో అంచనాలు భారీగా ఉన్నాయి.ఈ ఏడాదిలో పెద్ద రిలీజ్‌లు ఉన్న కారణంగా పూజా హెగ్డే చాలా ఆశలు పెట్టుకుంది. కానీ దేవా సినిమా ఫ్లాప్ కావడంతో ఆమెకి మరో దెబ్బ పడింది. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో అయినా సక్సెస్ అయితే పర్వాలేదు, లేదంటే ఈ ఏడాదితోనే పూజా హెగ్డే కెరీర్ ఖతం అవుతుందేమో అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దేవా సినిమాతో మరో డేంజర్ బెల్ పడ్డ నేపథ్యంలో పూజా హెగ్డే ఇకపై అయినా సినిమాల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. టాలీవుడ్‌లో ఎలాగూ పూజా హెగ్డే కమ్ బ్యాక్ సాధ్యం కాకపోవచ్చు.. కనీసం కోలీవుడ్‌లో అయినా ఈమె స్టార్‌డం కంటిన్యూ అవుతుందా అనేది ఫ్యాన్స్‌లో ఆందోళన కలిగిస్తోంది.